




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక








సంపుటి :04 సంచిక : 367 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ మంగళవారం ఆగస్టు 05 2025




## కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తే అప్పులపై వడ్డీని తగ్గించే అంశం పరిశీలిస్తాం

**ప్రాజెక్టు రుణాల పునర్వ్యవస్థీకరణ కోసం తెలంగాణ నుంచి వినతులు వచ్చాయన్న కేంద్రం**

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం**

కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసిన తర్వాత అప్పులపై వడ్డీని తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రుణాల చెల్లింపు, రీషెడ్యూల్ మార్పులు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది.తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.
కాళేశ్వరం ప్రాజెక్టు రుణల పునర్వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని తెలిపారు. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికిల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పోరేషన్ రుణాలు ఇచ్చాయని వెల్లడించారు.పీఎఫ్‌సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు వివిధ మార్గాల్లో నిధులు సేకరిస్తాయని, వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే 2024 డిసెంబరుకు ఆర్ఈసీ పొడిగించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యాకే రుణాలపై వడ్డీ రేట్లను నిర్ణయిస్తామని స్పష్టం చేశారు.

## 42 శాతం రిజర్వేషన్లు పూర్తిగా బీసీలకే ఇస్తామంటే మద్దతిస్తాం

**- రామచందర్ రావు**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పినప్పుడు, అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తామని కాంగ్రెస్ చెప్పలేదని, పూర్తిగా బీసీలకే రిజర్వేషన్లు ఇస్తే తాము పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం లేదని విమర్శించారు.హైదరాబాద్‌లో చేసినట్లే ఢిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదని ఆరోపించారు.42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పి, అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తే అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్ పార్టీని బీసీలు నమ్మరని ఆయన అన్నారు.

## రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**-చైనాతో సరిహద్దులో భారత సైన్యం సరిగా పోరాడలేదన్న రాహుల్**

**-పరువు నష్టం కేసు దాఖలు చేసిన బీజేపీ నేత -ఈ కేసుపై స్టే ఇచ్చిన అత్యున్నత న్యాయస్థానం**

**-ఆచితూచి వ్యాఖ్యలు చేయాలంటూ రాహుల్ కు హితవు**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత సైన్యం గురించి చేసిన వ్యాఖ్యలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "దేశభక్తి ఉన్న ఏ భారతీయుడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడు" అని కోర్టు అభిప్రాయపడింది. అయితే, ఈ వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరట లభించింది.ఇటీవల ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మన భారత ఆర్మీ చైనా సరిహద్దులో సరైన విధంగా పోరాడలేదు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నాయకుడు ఒకరు రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టింది. అయినప్పటికీ, కోర్టు ఈ కేసుపై స్టే జారీ చేసింది.రాహుల్ గాంధీ తరపున వాదించిన న్యాయవాది, ఆయన వ్యాఖ్యలను



వక్రీకరించారని, సైన్యాన్ని అవమానించే ఉద్దేశం రాహుల్ గాంధీకి లేదని కోర్టులో వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, పరువు నష్టం కేసుపై స్టే ఇచ్చింది. అయితే, రాహుల్ గాంధీ వంటి బాధ్యతాయుత రాజకీయ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని కోర్టు సూచించింది.

## కేసీఆర్, హరీశ్ వద్ద ఎన్ని కోట్లు ఉంటాయో ఊహించవచ్చు: కోమటిరెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫోన్ ట్యాపింగ్ లో ఉన్న ఎవరైనా జైలుకు వెళ్లక తప్పదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ల వద్దే కోట్లు దొరుకుతున్నాయంటే... ఆ సమయంలో అధికారంలో ఉన్న కేసీఆర్, హరీశ్ రావు వద్ద ఎన్ని కోట్లు ఉంటాయో ఊహించవచ్చని అన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతోందని... కేబినెట్ సమావేశం తర్వాత అన్ని విషయాలను వెల్లడిస్తారని చెప్పారు. సీఎం రేవంత్ గురించి మాట్లాడుతూ... రేవంత్ జూనియర్ అయినప్పటికీ సీనియర్లను గౌరవిస్తున్నారని కోమటిరెడ్డి కితాబునిచ్చారు. పార్టీలో అందరూ ఒక టీమ్ లా పనిచేస్తున్నామని చెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ ను కట్టనివ్వబోమని, శ్రీశైలం ప్రాజెక్ట్ ను కాపాడతామని తెలిపారు. నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ధీమా వ్యక్తం



చేశారు. సాగునీటి ప్రాజెక్టులపై తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యవహారం గురించి ప్రశ్నించగా... ఆమె ఎవరో తనకు తెలియదని అన్నారు.

# స్థూల ఉత్పత్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష



**- పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత: సీఎం చంద్రబాబు**

**-2029 నాటికి తలసరి ఆదాయం రూ. 5.42 లక్షలకు పెంచాలని లక్ష్యం-ప్రతి ప్రభుత్వ శాఖకు పనితీరును కొలిచే ఇండికేటర్లు తప్పనిసరి**

**-ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారానే జీఎస్డీపీ వృద్ధి సాధ్యం-ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం**

పీపుల్ (ప్రజలు), విజన్ (దార్శనికత), నేచర్ (ప్రకృతి), టెక్నాలజీ (సాంకేతికత)... అనే నాలుగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తేనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు ఉండాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం సచివాలయంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ), కీలక పనితీరు సూచికలపై (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ప్రణాళికా శాఖ సహా పలువురు ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.
ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రజలనే కేంద్రంగా చేసుకొని, భవిష్యత్ విజన్‌తో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. పర్యావరణానికి హాని కలగకుండా, టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాలన సాగించాలి. ఈ నాలుగు సూత్రాలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి" అని పేర్కొన్నారు.

**ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్**

రానున్న ఆగస్టు 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు టెక్నాలజీని గరిష్ఠంగా వాడుకోవాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది రూ. 3,47,871గా ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రతి శాఖకు పనితీరు ఇండికేటర్లు**

ప్రతి ప్రభుత్వ విభాగం తమ పనితీరును కొలిచేందుకు నిర్దిష్ట ఇండికేటర్లను ఏర్పాటు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నీతి ఆయోగ్ తరహాలో రాష్ట్ర ప్రణాళికా విభాగం అన్ని శాఖలను ముందుకు నడిపించాలన్నారు. "రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించగలం. వ్యవసాయం, మైనింగ్ వంటి రంగాల్లో ఉత్పత్తులకు విలువ జోడింపుపై (వాల్యూ ఎడిషన్) దృష్టి సారించాలి" అని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉద్యానవన పంటల ద్వారా రూ. 1,26,098 కోట్లు, ఆక్వా ద్వారా రూ. 1.12 లక్షల కోట్ల జీవీఏ వస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**మనకు మనమే తెలివైన వాళ్లమని అనుకుంటే ఎలా?**

"కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.
కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని వారి ఆర్థిక, ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని, ప్రభుత్వ పథకాలతో పాటు వారి ఆదాయం పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# అన్నదాతకు అండగా నిలబడాలి::గంటా



అక్షర విజేత. విశాఖ బ్యూరో:: దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమానికి కృషి చేసి.. వారికి అండగా నిలబడాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు,భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కొత్త కమిటీతో సోమవారం ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోనూ.. రాష్ట్రంలోనూ.. రైతు కోసం పని చేసే ఎన్డీయే ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు,అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 14 వేలు.. పీఎం కిసాన్ కింద రూ. 6 వేలు కలిపి ఏడాదికి రూ. 20 వేల చొప్పున 46.85 లక్షల మంది రైతులకు రూ. 9 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు గంటా వెల్లడించారు, రైతు బిడ్డగా వ్యవసాయ కష్టం తనకు తెలుసునని.. పండించే పంట ధర నిర్ణయించుకోలేని నిస్సహాయత రైతుదని ఆవేదన వ్యక్తం చేశారు,భీమిలిలో బలమైన జనసేన నాయకుడైన పంచకర్ల సందీప్ కూటమి ధర్మానికి కట్టుబడి.. తనకు 93 వేల రీసౌండ్ మెజారిటీ రావడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు,రాజకీయంగా భవిష్యత్ లో సందీప్ ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు, అధికారంలో ఉండగా ఇంట్లో నుంచి బయటకు రాకుండా చంద్రబాబు గేటును తాళ్లతో కట్టేసిన.. విశాఖలో పవన్ కళ్యాణ్ ను హోటల్ నుంచి బయటకు రానివ్వని, జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తుందనడం పట్ల మండిపడ్డారు,చంద్రబాబు తలుచుకుంటే జగన్ ఇంట్లోంచి కాలు సైతం బయట పెట్టలేరని వ్యాఖ్యానించారు,కేవలం ప్రజాస్వామ్యంపై గౌరవంతో జగన్ పర్యటనలకు 2 వేల నుంచి 3 వేల మంది పోలీసులను రక్షణ కోసం ఉంచుతున్నామని తెలిపారు, రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఇదే స్థాయిలో కొనసాగితే ఒక్క సీటు కూడా దక్కదనే ఫ్రస్టేషన్ లో జగన్మోహన్ రెడ్డి పిచ్చి పీక్స్ కి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు,ప్రధాన కేసుల్లో నిందితుడుగా ఉన్న దోషులను స్వాతిముత్యాలుగా ప్రజలకు పరిచయం చేసిన ఆణిముత్యం జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు,

కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం మాధవి, మాజీ మంత్రి పడాల, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కూటమి నాయకులు సరగడ అప్పారావు, డి.ఎ.ఎన్. రాజు, కసిరెడ్డి దామోదరరావు, చెట్టిపల్లి గోపీ, కైలాష్ నాయుడు, బొడ్డేటి రఘు, కైలాష్ రెడ్డి, అక్కరమాని వెంకట్రావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## మంగళగిరి మండలం నూతక్కి గ్రామంలో సోమవారం సాయంత్రం 'బాబు షూరిటీ-మోసం గ్యారంటీ' కార్యక్రమం జరిగింది.



అక్షర విజేత మంగళగిరి:
ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పాల్గొని కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. రైతు భరోసా, నిరుద్యోగ భృతి, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం విస్మరించిందని గుర్తు చేశారు. ప్రతి గ్రామం అభివృద్ధిలో వెనుకబడి ఉందని పేర్కొన్నారు. ఆడబిడ్డ నిధి 1500 రూపాయలు ప్రతి మహిళకు ఇవ్వడానికి ఈ రాష్ట్రాన్ని అమ్మిన సరిపోవని మాట్లాడుతున్నారని ఒక రూపాయికే మూడు వేల కోట్ల రూపాయల విలువైన భూమిని విశాఖపట్టణంలో ఉర్శ కంపెనీకి ఇవ్వడాన్ని రాష్ట్రాన్ని అమ్మడం కాదంటారా? విజయవాడ నగరం నడిబొడ్డులో ఉన్న 500 కోట్ల రూపాయల విలువైన ఆర్టీసీ స్థలాన్ని లుల్లు కంపెనీకి 99 సంవత్సరాలకి లీజ్ రాయడాన్ని రాష్ట్రాన్ని అమ్మడం కాదంటారా? అచ్చం నాయుడు సమాధానం చెప్పాలని, ఉచిత బస్సు పథకం మొదలుపెట్టకుండానే ఆర్టీసీ స్థలాలను అక్రమంగా అన్యాయంగా విజయవాడ నగరం నడిబొడ్డున ఉన్న 500 కోట్ల రూపాయలు విలువైన ఆర్టీసీ స్థలాన్ని లులు కంపెనీకి కట్టబెడుతు ఆర్టీసీ స్థలాలను అన్యాక్రాంతం చేస్తున్నారని, రైతులకు రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేశారని గతంలో ఈ అంశాలపై మేం కూడా జగన్మోహన్ రెడ్డి గారిపై పలు సందర్భాల్లో మాట్లాడామని కానీ రైతుల పక్షాన నిష్పక్షపాతంగా నిజాయితీగా నిలబడిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ని రైతు భరోసా పథకం అమలు చేయకుండా రైతులను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు , ఇచ్చే పెన్షన్ లో కూడా లక్షల మందికి కోత విధించారని రాబోయే రోజుల్లో పెన్షన్లలో ఎన్ని లక్షల మందికి రద్దు చేస్తారో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. ఈకార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు నాలీకృష్ణ, నూతక్క గ్రామ అధ్యక్షుడు కూర్మ రెడ్డి మాజీ సర్పంచ్ భీమిరెడ్డి సాంబిరెడ్డి, అధికార ప్రతినిధి బాజీ గంగాధర్, మండలం ఉపాధ్యక్షుడు గౌస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దుర్గా నాయక్, మండల యువజన విభాగ అధ్యక్షులు గోపిరెడ్డి, నియోజవర్గ ఇంటలెక్చువల్ అధ్యక్షులు నాగిరెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నామవరంలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవ ర్యాలీ





అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ ఎం. నాగేశ్వరరావు,ఆరోగ్య విస్తరణ అధికారి (ఎంపీహెచ్ఈవో) డి.నెహ్రూ ల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మండలంలోని నామవరం గ్రామంలో ప్రపంచ తల్లి పాలు వారోత్సవాలు అవగాహన ర్యాలీ సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా హెల్త్ సూపర్వైజర్ ఎం. నాగేశ్వరరావు,ఆరోగ్య విస్తరణ అధికారి (ఎంపీహెచ్ఈవో) డి.నెహ్రూ లు పోషకాహార విలువలు వాటి ప్రాధాన్యత గురించి వివరించారు.పాలు,గుడ్లు సహా ఆకుకూరలు,పప్పు దినుసులు,వ్యక్తిగత పరిశుభ్రత,తల్లి పాలు ప్రాముఖ్యత,తల్లిపాలు శిశువుకు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు కలిగే సంరక్షణ ప్రయోజనాలు, ఆరోగ్యవంతమైన జీవన విధానం తదితర అంశాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సుర్ల భారతి,ఆశా కార్యకర్తలు కుమారి,ఆదిలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు నాగఫణి, శ్యామల సహా సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**జూలై4-2025పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్**

**ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 106 ఫిర్యాదులు అందాయి.**







అక్షర విజేత పల్నాడు జిల్లా
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు.


నరసరావుపేట మండలం రావిపాడు గ్రామానికి చెందిన బాదుగున్నల ఆంజనేయులు అను అతను రావిపాడు గ్రామానికి చెందిన హిమజా ఆటో కన్సల్టెన్సీ స్టాండ్, యూనిటీ ఆటో ఫైనాన్స్ ద్వారా ఆటో ఫైనాన్స్ 1,00,000/- లు తీసుకున్నట్లు, దీనికిగాను 20 నెలలు 1,40,000/- కట్టాలి అని కండిషన్ పెట్టినట్లు, నెలకు 7000/- రూపాయలు చొప్పున 15 నెలలు కట్టిన తర్వాత మిగిలిన 5 కిస్తీలు 35,000/- రూపాయలు కట్టవలసి ఉండగా ఇవి పూర్తి కాకుండానే మరలా ఫిర్యాదికి 25,000/- రూపాయలు ఇచ్చినట్లు, మొత్తం 60,000/- రూపాయలు కట్టవలసి ఉండగా, రెండు నెలలు ఫిర్యాది కిస్తీ కట్టకపోవడంతో ఆటో తీసుకెళ్లడం కొరకు ఫైనాన్స్ వారు ఫిర్యాది ఇంటి వద్దకు వచ్చి బండి తీసుకొని వెళ్తాము అని బెదిరించగా ఫిర్యాది తండ్రి ఫైనాన్స్ వారు మొత్తం 1,26,360/- రూపాయలు చెల్లించాలని చెప్పగా చెల్లించినట్లు, అందుకు వారు రసీదు కూడా ఇచ్చినట్లు, ఫిర్యాది వద్ద అధికంగా డబ్బులు వసూలు చేయడం కాక 10 నెలలు గడిచిన నేటికీ క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వకుండా యూనిటీ ఫైనాన్స్ వారు హిమజా ఆటో కన్సల్టెన్సీ వారి పేరు చెబుతూ వారు డబ్బులు చెల్లించలేదు మాకు డబ్బులు చెల్లిస్తే మేము క్లియర్ చేస్తామని చెబుతూ 10 నెలలను నుండి తిప్పుతున్నట్లు, కావున మోసం చేసిన ఇద్దరినీ మరియు మోసం చేసి అధికంగా డబ్బులు వసూలు చేయడమే కాక క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నందుకు గాను ఆటో ఫైనాన్స్ హిమజా ఆటో కన్సల్టెన్సీ వారిపై విచారణ జరిపి తగిన న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

సత్తెనపల్లి పట్టణమునకు చెందిన ఊర్లగుండ సాంబశివరావు అను అతను రాజుకాలనీ లో ది.01.10.2019 వ తేదీ నుండి అద్దెకు ఉంటున్నట్లు, అతని క్రింది పోర్షన్ లో దండమూడి పూర్ణచంద్రరావు అను అతను అద్దెకు ఉంటున్నట్లు, కావున అతనితో ఫిర్యాదికి పరిచయం ఏర్పడినట్లు, ఫిర్యాది మరియు ఫిర్యాదు తమ్ముడు బిఎస్సి పూర్తి చేసి ఉద్యోగం లేకుండా ఉన్నట్లు, అదే సమయంలో దండమూడి
పూర్ణచంద్ర రావు విజయవాడకు చెందిన అడబాల శ్రీరామకృష్ణ కుమార్ అను అతను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్నట్లు మరియు గుంటూరు కు చెందిన కూరపాటి ప్రసాద్ అను అతను కలెక్టరేట్ నందు టైపిస్ట్ గా పనిచేస్తున్నట్లు పరిచయం చేసి వారికి బాగా పలుకుబడి ఉందని ఫిర్యాది కి మరియు ఫిర్యాదు తమ్ముడికి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి ఒక్కొక్కరికి 30,00,000/- లక్షల రూపాయలు అడిగినట్లు, ఉద్యోగం వస్తే సెటిల్ అవుతాము అన్న ఆలోచనతో దఫాలవారీగా ఫిర్యాదుదారునికి తమ తండ్రి ద్వారా సంక్రమించిన భూమి అమ్మి 56,50,000/- రూపాయలు తెచ్చి ఇచ్చినట్లు, డబ్బులు చెల్లించి సంవత్సరాలు గడిచినను ఉద్యోగము ఇప్పించకుండా కాలయాపన చేస్తూ ఉండగా వారి మీద అనుమానం వచ్చి డబ్బులు తిరిగి ఇవ్వమని అడగగా దండముడి పూర్ణచంద్రరావు మీ డబ్బులు పై వారికి ఇచ్చాను వారిని అడుక్కోండి నాకు సంబంధం లేదు అని దురుసుగా సమాధానం చెబుతూ వారి మనుషులతో తప్పుడు కేసులు పెట్టడం మరియు ఫిర్యాదు నుండి పొందిన ఖాళీ చెక్కులు నోట్లను కోర్టు నందు దావా వేయడమే కాకుండా డబ్బులు అడగకుండా కేసులు ద్వారా భయపెడుతున్నందుకుగాను ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

దాచేపల్లి గ్రామమునకు చెందిన షేక్.మహబున్నిసా అను ఆమె ది 11.06. 2025 వ తేదీన అదే గ్రామానికి చెందిన హసన్ భాష అను ఫైనాన్స్ వ్యాపారి వద్ద కుటుంబ అవసరాల నిమిత్తం ఆరు లక్షల రూపాయలు ఫిర్యాది ఇంటిని తాకట్టు పెట్టి తీసుకొనినట్లు, ఐతే హసన్ భాష తన మనసులో నీచమైన ఆలోచనలతో హింసిస్తూ సుమారు పది రోజుల క్రితం ఫిర్యాది ఇంటికి తాళం వేసి ఇబ్బంది పెడుతున్నందుకు గాను ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.వెల్దుర్తి మండలం కొత్తపుల్లారెడ్డి గ్రామానికి చెందిన జక్కుల గాయత్రి అను ఆమె వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామానికి చెందిన కంభంపాటి మోషే అను అతను మొదటగా 40,000/- రూపాయలు చేబదులు తీసుకొని నోటు రాసి ఇచ్చినట్లు, తరువాత గేదెల లోన్ ఇప్పిస్తానని,5,00,000/- వరకు వస్తాయి అని నమ్మకంగా చెప్పి లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పి కంభంపాటి మోషే తీసుకోవడం జరిగినట్లు, లోను విషయం అడుగగా మాచర్ల ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ మరియు ఒక లక్ష అడుగుతున్నాడని ఆ లక్ష రూపాయలు ఇస్తే లోను శాంక్షన్ అవుతుందని చెప్పగా ఆ డబ్బులు ఇవ్వకుండా ముందుగా ఇచ్చిన లక్ష రూపాయలు మరియు నలభై వేల రూపాయలు అడిగితే మీకు దిక్కున చోట చెప్పుకో, నేను ఇవ్వను అని బెదిరిస్తున్నందుకుగాను ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

దుర్గి మండలం ముటుకూరు గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి కోటేశ్వరమ్మ అను ఆమె 2019 వ సంవత్సరంలో సబ్సిడీ కింద ట్రాక్టర్ తీసుకున్నట్లు, అయితే ఆ సమయంలో ముటుకూరు సాంబశివరావు అను అతను షూరిటీ పెట్టినట్లు, ఆ ట్రాక్టర్ కు సంబంధించిన అన్ని కిస్తీలు కట్టినట్లు, అయితే సాంబశివరావు నేను షూరిటీ పెట్టడం వల్లే మీకు ట్రాక్టర్ వచ్చినది అని ట్రాక్టర్ తీసుకుని వెళ్ళగా, గ్రామంలోని పెద్దలతో పంచాయితీ చేయగా పంచాయతీకి రాకుండా కాలయాపన చేస్తూ రెండు ఖాళీ చెక్కులను తీసుకుని బెదిరిస్తూ ఇబ్బంది పెడుతున్నందుకు గాను తనకు న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు.అదే విధంగా దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల కొరకు భోజన ఏర్పాట్లు చేశారు

# మందు బాబులకు అడ్డా
# యర్రబాలెం అపర కర్మల భవనం



**-తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలి -మృతుల బంధువుల నిద్ర గదిగా వినియోగం లోకి తీసుకు రావాలి.**

**చెరువు కమిటీ సహకరిస్తే సరి...లేకుంటే దాతల సహకారంతో పూర్తి చేయాలనే యోచనలో ఆఖరి మజిలీల అభివృద్ధి కమిటీ**

అక్షర విజేత యర్రబాలెం:
మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం లోని అపర కర్మల భవనం మద్యం బాబులకు అడ్డాగా మారింది. మృతుల బంధువులు అపర కర్మలు నిర్వహించుకుంటారనే సదుద్దేశ్యంతో గత కొన్నేళ్ల క్రితం చెరువు పక్కనే అపర కర్మల భవనాన్ని నిర్మించారు. మృతుల వారసులు గుండ్లు గీయించుకోవడం, వారసులు గడ్డాలు, మీసాలు గీయించుకుని స్నానాలు ఆచరించడంతో పాటు భర్త చనిపోయిన వివాహిత మహిళల గాజు, పూసలు తీయించే క్రతువును అపర కర్మల భవనంలోనే నిర్వహించేవారు. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది గత కొన్నేళ్లుగా హిందూ స్మశానవాటిక లోనే అపర కర్మలకు సంబంధించిన క్రతువు ను నిర్వహిస్తుండటంతో అపర కర్మల భవనం నిరుపయోగంగా మారింది. రాత్రి వేళల్లో మద్యం బాబులు అపర కర్మల భవనం వద్దకు చేరుకుని మద్యం సేవిస్తోన్నారు. ఒక్కోసారి మద్యం మత్తులో సీసాలను సైతం ఆవరణలోనే పగులగొడుతున్నారు. అపర కర్మల భవనం ఆవరణలోని బావిలో మద్యం బాబులు ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర వ్యర్థాలు పడవేయడంతో నీరు సైతం కలుషితమయంగా మారాయి. అపర కర్మల భవనం వెంబడి వ్యర్థాలు పేరుకుపోతున్నాయి.

**అపర కర్మల భవనాన్ని తాత్కాలికంగా వినియోగంలోకి తీసుకు రావాలి.**
**- అద్దె ఇంట్లో ఉంటూ మృతి చెందిన కుటుంబ సభ్యులు నిద్ర చేసే గదిగా వినియోగిస్తే సరి**

కాగా యర్రబాలెం చెరువు ఆవరణలోని ఖాళీ స్థలంలో కాల క్రమేణా అలంకార ప్రాయంగా మారి మందు బాబులకు ఆవాసంగా తయారైన అపర కర్మల భవనాన్ని తాత్కాలికంగా వినియోగంలోకి తీసుకు రావాలని పలువురు స్థానిక ప్రజలు కోరుతున్నారు. అద్దె ఇంట్లో ఉండి మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు నిద్ర చేసేందుకు వీలుగా మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకువస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

**చెరువు కమిటీ సహకరించాలి....**

కాగా గత కొన్నేళ్లుగా నిరుపయోగంగా మారిన అపర కర్మల భవన తాత్కాలిక మరమ్మతులకు చెరువు కమిటీ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వాస్తవానికి గత కొన్ని దశాబ్దాలుగా చెరువులో చేపలు పెంచుకునే హక్కుకు బహిరంగ వేలం పాటల ద్వారా వచ్చిన ఆదాయం, చెరువులో గడ్డి వేలం పాట, చివరకు గేదెల పేడ పోగు చేసుకునేందుకు సైతం వేలం పాటలు నిర్వహించి ఆదాయాన్ని ఒనగూర్చుకున్నారు. నిర్ణీత కాలం ప్రకారం ఆ నాటి నుంచి ఎన్నో కమిటీలు మారాయే తప్ప గ్రామ అభివృద్ధికి మాత్రం అంతగా సహకరించలేదనే వాదనలు లేకపోలేదు. పాత పంచాయతీ భవనాన్ని తొలగించి మూడు గదులతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారు. అందులో ఒక గదిని చెరువు కమిటీ కార్యాలయంగా కేటాయించి మిగిలిన రెండు గదులను బహిరంగ వేలం పాట నిర్వహించి అద్దెలకు ఇచ్చారు. అంతకు కొన్నేళ్ల ముందు పాత పంచాయతీ స్థలం ఆవరణలోనే రేకుల షెడ్లు తో మూడు గదులను నిర్మించి బహిరంగ వేలం పాటలు నిర్వహించి అద్దెలను క్రమం తప్పకుండా ప్రతినెలా వసూలు చేస్తున్నారు. వచ్చే ఆదాయంతో పాత పంచాయతీ భవన స్థలంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ పై అంతస్తు నిర్మించి గ్రంథాలయాన్ని సైతం నిర్మిస్తామని చెబుతూనే వచ్చారే కానీ...ఆ మేరకు కార్యాచరణ చేపట్టలేకపోయారనే విమర్శలు లేకపోలేదు. కాల వ్యవధి ప్రకారం చెరువు అభివృద్ధి కమిటీ సభ్యులు మారుతున్నారే తప్ప వారి అవినీతికి మాత్రం అడ్డూ అదుపూ లేకుండా పోతోందనే వాదనలు లేకపోలేదు. చెరువు కమిటీ ఎన్నిక సైతం మైకు ప్రచారం ద్వారా బహిరంగ పర్చకుండా కేవలం కొందరి హక్కుగా భావించుకుంటూ అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా ప్రస్తుత చెరువు కమిటీ గ్రామ అభివృద్ధికి సహకరించేలా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందులో భాగంగా పాత పంచాయతీ ఆవరణలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ పై అంతస్తులో గ్రంథాలయాన్ని నిర్మించడంతో పాటు నిరుపయోగం మారిన అపర కర్మల భవనానికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి మృతుల బంధువుల నిద్ర గదిగా వినియోగం లోకి తీసుకు రావాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

**ఆఖరి మజిలీల అభివృద్ధి కమిటీ సహకారం...**

కాగా చెరువు కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనులకు ఆఖరి మజిలీల అభివృద్ధి కమిటీ తరపునా సహకరించేందుకు సిద్దంగా ఉన్నారు. ఇప్పటికే గత మూడున్నర సంవత్సరాలుగా ఆఖరి మజిలీల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన రెండు ఏసీ మార్చురీ బాక్సులతో పాటు అంతిమయాత్ర ఆటో సేవలు సైతం నిరంతరాయంగా కొనసాగుతోన్నాయి. ఈ నేపథ్యంలో అద్దె ఇంటి మృతుల బంధువులు నిద్ర చేసేందుకు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో నిరుపయోగంగా ఉన్న అపర కర్మల భవనాన్ని తాత్కాలికంగా మరమ్మతులు చేయించాలని నిర్ణయించారు. అయితే నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ గారు నవులూరు, యర్రబాలెం , కృష్ణాయ పాలెం గ్రామ ప్రజల సౌకర్యార్థం అధునాతన స్మశాన వాటిక నిర్మాణ యోచనలో ఉన్నట్లు కొందరు స్థానిక పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే అప్పటి వరకైనా మందుబాబులకు అడ్డాగా మారిన అపర కర్మల భవనానికి తాత్కాలిక మరమ్మతులు చేయిస్తే ఈ లోగా ఎవరైనా అద్దె ఇంట్లో చనిపోయిన మృతుల బంధువులు నిద్ర చేసేందుకు ఇబ్బంది పడకుండా ఉంటారన్నదే ఆఖరి మజిలీల అభివృద్ధి కమిటీ యోచనగా ఉంది. ఇప్పటికే ముగ్గురు దాతలు సైతం తమ వంతు విరాళాలను కమిటీకి అందజేశారు. చెరువు కమిటీ ముందుకు వస్తే దాతలు అందించిన విరాళాలను సైతం అప్పగించడంతో పాటు నిర్మాణానికి సహకరించేందుకు సిద్ధమని ఆఖరి మజిలీ అభివృద్ధి కమిటీ సభ్యులు చెబుతోన్నారు. ఒకవేళ చెరువు కమిటీ సభ్యులు ముందుకు రాకుంటే ఆఖరి మజీల అభివృద్ధి కమిటీకి సహకరిస్తే తామే దాతల సహకారంతో తాత్కాలికంగా అపరకర్మల భవనానికి మరమ్మతులు చేయించేందుకు సిద్ధమని కూడా అంటున్నారు

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బొంతమారుపల్లిలో..
# శ్రీనివాస కళ్యాణంకి పసుపు దంచే కార్యక్రమం..

**-ఇంటింటికి కమిటీ మెంబర్స్ చే శ్రీనివాస కళ్యాణం పెండ్లి పత్రికల పంపిణీ**

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : ఈనెల 9వ తేదీన ఉదయగిరి శ్రీ రంగనాయకుల స్వామి వారి దేవస్థానం నందు శ్రీనివాస కళ్యాణ మహోత్సవ కార్యక్రమం విశ్వ హిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడనున్న నేపథ్యంలో ప్రతి ఒక్క గ్రామంలో కళ్యాణం కు ముందు పసుపు దంచే కార్యక్రమం ఆనవాయితీగా నిర్వహించి గ్రామంలో పెండ్లి పత్రికలు ఆహ్వానాల ప్రకారం పంపిణీ కార్యక్రమం జరగబడును ఆ కార్యక్రమంలో భాగంగా బొంత మారుపల్లి గ్రామంలో విశ్వహిందూ పరిషత్ కమిటీ మెంబర్స్ సంగన సుందరరామి రెడ్డి, అన్నవరపు కృష్ణా రెడ్డి, ఆకుల తిరుపతి ల ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళల చేత పసుపు దంచి పాంప్లెంట్లు వితరణ మరియు పెండ్లి పత్రికల ఇంటింటికి పంపిణీ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా కమిటీ మెంబర్స్ ఇంటింటికి తిరిగి ఈనెల తొమ్మిదవ తేదీన ఉదయగిరిలో రంగనాయకుల స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవిల కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కొవ్వూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర సురేష్ విశిష్ట అతిథులు విచ్చేయబడునని మరియు శ్రీ పర్రి కోటేశ్వరరావు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా పాదాధికారులు మరియు విశ్వహిందూ పరిషత్ విభాగము విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన ఉన్నారని ఈ కళ్యాణం కు గ్రామ గ్రామాలనుండి ఇంటిల్లపాది తరలివచ్చి కళ్యాణ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దల, ప్రజలు పాల్గొన్నారు.







# పల్నాడు జిల్లాలో ఎరువుల కొరతపై రైతులకి మద్దతుగా గళమెత్తిన వైయస్ఆర్ సీపీ నేతలు







అక్షర విజేత నరసరావుపేట
కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎరువుల (యూరియా,డిఎపి)కొరత ఉన్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు నరసరావుపేట లోని కలెక్టరేట్ కు వెళ్లి రైతులకు ఎరువులు సకాలంలో అందించాలి అని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు విడదల రజిని ,మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , బొల్లా బ్రహ్మనాయుడు , సత్తెనపల్లి ఇంచార్జ్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి మరియు పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆస్తులు గుర్తించి జిల్లా గెజిట్లో ప్రకటించాలి

**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతిపత్రం అందించిన**

**కర్నూలు జిల్లా లీగల్ కన్వీనర్ న్యాయవాది. విజయ్ కుమార్ జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న**

అక్షర విజేత మంత్రాలయం ఆదోని డివిజన్ పరిధిలోని గల గ్రామ పంచాయతీల పరిదిలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఆస్తులను తక్షణమే గుర్తించి జిల్లా గెజిట్లో ప్రకటించాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ కర్నూలు జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఆదోని సబ్ కలెక్టర్ భరద్వాజ్ మౌర్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 మంది సభ్యులతో కూడిన హై పవర్ కమిటీ ఏర్పాటు చేయాలని, నీటి వనరులు ప్రభుత్వ ఆస్తులకు పరిరక్షణ చేపట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీ. ఓ . ఏం ఎస్.నెంబర్ 188 ,2011 సంవత్సరంలో విడుదల చేసింది. ప్రభుత్వం విడుదల చేసి 14 ఏళ్ళు గడిచినా పాలకులు, అధికారులు చిత్తశుద్ధి లోపంతో భూకబ్జాలకు వరంలా మారిందని వారు అన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో, అధికారుల నిర్లక్ష్యాన్ని గమనించిన సమాచార హక్కు పరిరక్షణ సమైక్యవేదిక వారు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం 47/2027 దాఖలు చేయడంతో హైకోర్టు ఆదేశాలతో పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మార్చి 23,2025 న ప్రభుత్వ ఆస్తులను మూడు కేటరీలుగా విభజించి వాటిని గుర్తించి జిల్లా గెజిట్లో ప్రచురించాలని హైకోర్టు ఆదేశించింది. ఆదోని డివిజన్ గ్రామ పంచాయతీలో వున్న ప్రభుత్వ భూములను గుర్తించి వాటిలో ఆక్రమణల జరిగితే, ఆక్రమణదారులను గుర్తించడం సదరు ప్రభుత్వ భూములు అన్ని పర్యవేక్షణ కొరకు గ్రామ పంచాయతీలకు అప్పగించుటకు జిల్లా గెజిట్ చేయుటకు వివిధ శాఖలకు చెందిన 9 మంది సభ్యులతో కూడిన వాచ్ డాగ్ కమిటీను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదోని డివిజన్ లో ప్రభుత్వ భూములను గుర్తించుటకు అడంగల్ రికార్డులు కాకుండా, రీ సెటిల్మెంట్ రికార్డులను, సర్వే ఫెయిర్ అడంగల్ రికార్డులను, పాత విలేజ్ మ్యాపులను పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ ఆస్తులను గుర్తించాలని, హైకోర్టు ఆదేశాలు పాటించాలని ఆదోని సబ్ కలెక్టర్ ను వారు కోరారు.



# చంద్రన్న బీమా ... కార్యకర్తల కుటుంబాలకు గొప్ప ధీమా : ప్రత్తిపాటి

**- పున్నారావు, పోతురాజు కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది : ప్రత్తిపాటి.**

**- యువనేత లోకేశ్ నాయకత్వంలో పార్టీ భవిష్యత్ లో గొప్ప విజయాలు సాధిస్తుంది : ప్రత్తిపాటి**

అక్షర విజేత చిలకలూరిపేట, మైదవోలు

తెలుగుదేశం సైనికుల సంక్షేమం..సంతోషానికి టీడీపీ అధినాయకత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని, ప్రమాదవశాత్తూ మరణించిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం.. కార్యకర్తల పిల్లల యోగక్షేమాలు, చదువుసంధ్యలు చూడటంలో పార్టీ ఎప్పుడూ ముందుంటుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. కార్యకర్తల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన చంద్రన్నబీమా నిజంగా లక్షలాది టీడీపీ కుటుంబాలకు గొప్ప ధీమాగా నిలుస్తోందని ప్రత్తిపాటి తెలిపారు.

**పున్నారావు, పోతురాజు కుటుంబాలకు అండగా ఉంటాం...**

ఇటీవలి కాలంలో రెండు వేర్వేరు దుర్ఘటనల్లో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు టీడీపీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి స్థానిక క్యాంప్ కార్యాలయంలో ప్రమాద బీమా పరిహార చెక్కులు అందించారు. చిలకలూరిపేట పట్టణానికి చెందిన దాసరి పున్నారావు, యడ్లపాడు మండలం మైదవోలు గ్రామవాసి పల్లపు పోతురాజులు ఇటీవల మరణించిన నేపథ్యంలో, ప్రత్తిపాటి సోమవారం వారి కుటుంబసభ్యులతో మాట్లాడి, ఒక్కో కుటుంబానికి



పార్టీ అందించిన రూ.5లక్షల విలువైన చెక్కులు అందించి, వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకున్నారు. పార్టీ పటిష్టత, గౌరవం కోసం పాటుపడిన పున్నారావు, పోతురాజుల ఆత్మకుశాంతి కలగాలని వారి కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటామని ప్రత్తిపాటి చెప్పారు.

**యువనేత లోకేశ్ సారథ్యంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుంది**

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనంత కార్యకర్తల బలం టీడీపీకి ఉందని, వారే పార్టీ సైన్యమని. ప్రజలకు మంచి చేయడంలో వారు నిస్వార్థంగా తమసేవలు అందిస్తారని తెలిపారు. అటువంటి కార్యకర్తల్ని ఆదుకోవాలన్న ధృఢచిత్తంతో పార్టీ అధినేత



చంద్రబాబునాయుడు ప్రమాదబీమా సౌకర్యం కల్పించారన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక పార్టీకి యువరక్తం ఎక్కించి నూతనోత్తేజం తీసుకొచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. లోకేశ్ సారథ్యంలో పార్టీ ఇటీవలే కోటిసభ్యత్వాలు పూర్తిచేసుకుందని, కోటిమంది సైన్యాన్ని నడిపించడంలో, వారి సాధకబాధకాలు తెలుసుకోవడంలో యువనేత లోకేశ్ చురుగ్గా వ్యవహరిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. సొంత సోదరుడిలా అన్నివేళల కార్యకర్తలకు అండగా నిలుస్తున్న లోకేశ్ నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు.

# మూగజీవుల సమస్యకు సత్వర పరిష్కారం

**- తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ పై ప్రశంసలు వర్షం..**





అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : పడమటి నాయుడు పల్లి గ్రామంలో పిచ్చి కుక్క దాడిలో గాయపడిన పాడిగేదలకు పశు వైద్య సిబ్బంది సకాలంలో ర్యాబిస్ టీకా వేసి వైద్యం అందించడం జరిగింది..తక్షణ సహాయం కోసం సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి సకాలంలో పల్లెల్లో పేద ప్రజలకు ఆసరాగా ఉన్న పాడి గేదలకు వైద్యం అందేలా చర్యలు తీసుకున్న మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనిల్ కుమార్ యాదవ్ కు పడమటి నాయుడు పల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.అదే విధంగా తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ తన వృత్తి ధర్మం పట్ల అంకిత భావం తో అందిస్తున్న సేవల పట్ల మండల ప్రజానీకం ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు.

# షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ ఆర్డినేన్స్ ను చట్టంగా మార్చాలి -: కోట సుబ్బు మాదిగ





అక్షర విజేత నరసరావుపేట

సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను చట్టంగా మార్పు చేయాలని కోరుతూ కలెక్టర్కు వినతి పత్రం సమర్పించిన ఎమ్మార్పియస్ సభ్యులు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పియస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సుబ్బు మాదిగ మాట్లాడుతూ 2025 ఏప్రిల్ 18 న షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ మీద రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ ఇప్పటివరకు ప్రభుత్వ శాఖల్లో అమలు పరచలేదని తక్షణమే అన్ని ప్రభుత్వ శాఖల్లో అమలుపరచాలని, కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి మా విన్నపాన్ని పంపాలని మాట్లాడటం జరిగింది. ఈ ఆర్డినెన్స్‌పై చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని ఎమ్మార్పియస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్న నాయకత్వంలో విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ పల్నాడు జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు పచ్చిగోళ్ళ సుధాకర్ మాదిగ,ఎమ్మార్పియస్ ముప్పాళ్ల మండలం అధికార ప్రతినిధి కందుల జార్జి మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ప్రాణాలను కాపాడిన పెందుర్తి పోలీసులు

అక్షర విజేత పెందుర్తి:

ప్రజల ప్రాణ రక్షణకు కట్టుబడి ఉన్న పెందుర్తి పోలీసులు, మరోసారి తమ అప్రమత్తతను చాటుకున్నారు, ఆత్మహత్య కు ఉపక్రమిస్తున్న ఓ మహిళ నిండుజీవితాన్ని కాపాడి ఆ కుటుంబ సభ్యులను ఆదుకున్నారు,సోమవారం 8:45 గంటల సమయంలో డయల్ 112 ద్వారా అత్యవసర సమాచారం అందగా, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని సూర్యనగర్, పులగానిపాలెం ప్రాంతంలో ఓ మహిళ ఆత్మహత్యకు యత్నిస్తుండగా సమాచారం అందుకున్న పెందుర్తి పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ఆత్మహత్య ప్రయత్నం చేస్తున్న మహిళను ఆదుకున్నారు,తమకు అందిన సమాచారం కు వెంటనే స్పందించిన బ్లూ కోర్టు పోలీసు కానిస్టేబుల్ చంద్రశేఖర్ మరియు సెక్షన్ హెడ్ కానిస్టేబుల్ అప్పారావు సంఘటనా స్థలానికి వేగంగా చేరుకొని, తలుపు పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించి ఆత్మహత్య యత్నంలో ఉన్న ఎల్. శశిలేఖ (31) అనే మహిళను సురక్షితంగా రక్షించారు,ప్రాథమిక విచారణలో తెలిసిందేమంటే, ఆమె భర్తతో తరచూ జరుగుతున్న కుటుంబ కలహాల కారణంగా మానసికంగా కలతకు గురై ఈ దారుణ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది,ఆమె భర్త డ్రైవర్‌గా పని చేస్తున్నాడు,వీళ్లకు ఒక



పాప(11)బాబు(10)ఉన్నారు. పోలీసులు బాధితురాలి మనోధైర్యాన్ని పునరుద్ధరించి, ఆమె అభిప్రాయం స్వీకరించిన అనంతరం, ఆమె చెబుతున్న వివరాల ప్రకారం అవసరమైన కౌన్సిలింగ్ లేదా చట్టపరమైన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టారు,

పెందుర్తి పోలీసుల సకాలంలో స్పందన, సమర్థమైన చర్య ద్వారా ఓ ప్రాణాన్ని కాపాడటం నిష్టూరతగా మారుతున్న సమాజంలో మానవీయతకు అద్దం పడుతుంది,ఇలాంటి తక్షణ చర్యలు ద్వారా పోలీసులు ప్రజల్లో విశ్వసనీయమైన నమ్మకాన్ని గౌరవాన్ని పొందుతారు, సెల్యూట్ పెందుర్తి పోలీస్ అంటున్నారు ఈ ప్రాంత ప్రజలు.



## పూదోట దుస్తేనయ్యాకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



అక్షర విజేత కనపర్రు

నాదెండ్ల మండలం కనపర్రు గ్రామ సీనియర్ నాయకులు పూదోట దుస్తేనయ్యా స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ కార్యక్రమంలో వారి వెంట నంబూరి మరియదాసు , మల్లవరపు ప్రతాప్ , మాలే వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక కార్డన్ సెర్చ్ లో 11 వాహనాలు, 12 మద్యం సీసాలు స్వాధీనం

అక్షర విజేత పెందుర్తి:: పెందుర్తి పోలీసులు తమ విధులలో భాగంగా పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధి రాతి చెరువు, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ లలో స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి సతీష్ కుమార్ తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక కార్డన్%డ% సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు, ఉదయం 5:30 నుండి 7:30 వరకు జరిగిన ఈ ఆపరేషన్ లొ సరైన పత్రాలు లేని 11 ద్విచక్ర వాహనాలను, ఈ ప్రాంతంలో అనధికారకంగా బెల్ట్ షాపు నడుపుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్దనుండి బీరు బాటిళ్లు నాలుగు, నూట ఎనభై మిల్లీలీటర్లు గల 12 మద్యం సీసాలను, స్వాధీనం చేసుకున్నారు,బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తిపై ఏపీ ఎక్సైజ్ ఆక్ట్ కింద కేసు నమోదు చేశారు, అలాగే ఆరుగురు రౌడీషీటర్ల ఇళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఈ ఆపరేషన్ నిర్వహణ ప్రధాన ఉద్దేశం ప్రజలలో భద్రత భావాన్ని కలిగించడం మరియు అపరాధ ప్రవృత్తి గల వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయడమేనని ఇనస్పెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.



# ప్రభుత్వ సేవలు తమ ఇంటి వద్దకే వస్తున్నాయని, అంటున్న 29వ వార్డు ప్రజలు



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట 29వ వార్డులో సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు వార్డు పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా, ఒక స్థలంలో పెరిగిన పిచ్చి మొక్కల వల్ల పాముల సంచారం పెరిగిందని, దానిని శుభ్రం చేయించాలని కోరారు.ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, ఆ స్థలాన్ని శుభ్రం చేయించడానికి ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఆ ప్రాంతాన్ని చదును చేసి, చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలీ, యూనిట్ ఇన్‌ఛార్జి ముటా కరీముల్లా, వార్డు సెక్రటరీ షేక్ కాలేశా, ఆర్పీ షేక్ గౌస్ మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు తీసుకున్న ఈ తక్షణ చర్యకు 29వ వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవలు తమ ఇంటి వద్దకే వస్తున్నాయని, తమ సమస్యలకు వెంటనే పరిష్కారం లభిస్తుందని వారు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## నూతన గృహాన్ని ప్రారంభించిన టిడిపి యువ నాయకుడు కృష్ణారావు....



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరులో తెలుగుదేశం పార్టీ యువ కార్యకర్త అల్లు బాబ్జి తల్లిదండ్రులు నిర్మించిన నూతన గృహాన్ని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ప్రముఖ వ్యాపారవేత్త వెలగా వెంకటకృష్ణారావు ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నన్ను అనుసరించి నడుస్తున్న బాబ్జి నూతన గృహాన్ని నా చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందని వారి కుటుంబానికి ఆ భగవంతుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తెలియజేస్తూ కానుకలు సమర్పించి దీవించారు. అనంతరం గృహ యజమానులైన అల్లు నూకరాజు వరహాలమ్మ దంపతులు కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమ దోపిడీ..



అక్షర విజేత మంగళగిరి:
మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ నియోజకవర్గం లో ఎం బుక్ కార్మికులుగా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు దోపిడీకి గురవుతున్నారని సి ఐ టి య జిల్లా నాయకులు వేముల దుర్గారావు అన్నారు. ఎం బుక్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో రెండో రోజు మున్సిపల్ కార్యాలయం గేటు ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ టిడిపికి చెందిన కాంట్రాక్టర్ ఎం బుక్ కార్మికుల ఒక్కొక్కరి దగ్గర 5000 రూపాయలు కాస్తున్నారని విమర్శించారు. కార్పొరేషన్ అధికారులకు, ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేసినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. చాలీసాలని వేతనాలతో నెలకు పదిహేను వేల రూపాయలకు పని చేస్తున్నారని అన్నారు. కానీ కాంట్రాక్టర్ మాత్రం 10000 మాత్రమే ఇస్తానని, పని చేస్తే చేయండి లేకపోతే వెళ్ళండి అని బెదిరింపులకు దిగడం దారుణమని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మంత్రి నారా లోకేష్ స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ కాంట్రాక్టర్ బెదిరిస్తే బెదిరిపోరని అన్నారు. న్యాయంగా వాళ్లకు రావాల్సిన వేతనాన్ని మాత్రమే అడుగుతున్నామని అన్నారు. అదేవిధంగా పిఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని కోరారు. పండుగ, ఆదివారం రోజుల్లో సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీతం కార్మికుల వేతనాల్లో వేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరం కాలంగా 200 మంది కార్మికుల నుండి కాంట్రాక్టర్ కోటి 20 లక్షల రూపాయలు దోపిడీ చేశారని అన్నారు. శ్రమ దోపిడి గురవుతున్న కార్మికుల సమస్యలను వెంటనే అధికార యంత్రాంగం, స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ స్పందించి పరిష్కరించాలని అన్నారు. సిఐటియు మంగళగిరి రూరల్ నాయకులు యు దుర్గారావు మాట్లాడుతూ ఎం బుక్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు తాడేపల్లి నాయకులు బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే కార్పొరేషన్ పరిధిలో కార్మికులను సమీకరించి ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ మాట్లాడుతూ కార్మికుల వేతనాలను దోపిడీ చేస్తున్న కాంట్రాక్టర్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. న్యాయంగా వాళ్లకు రావాల్సిన వేతనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ మంగళగిరి పట్టణ కమిటీ అధ్యక్షురాలు కే వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ కార్మికులంతా సంఘటితంగా ఉండాలని అన్నారు. ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, పట్టణ నాయకులు వై కమలాకర్, ఫెడరేషన్ నాయకులు నారాయణమ్మ, రజిని, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

## వీర్లపాలెంలో నీటి రూపంలో ఓ సేవా స్మారకం

## -బొమ్ము రామిరెడ్డి గారి జ్ఞాపకార్థంగా ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

### గ్రామస్థులకు రోజూ శుద్ధ, మినరలైజ్డ్ నీరు ఉచితంగా లభ్యం-పౌరుల ఆరోగ్య రక్షణకు బలమైన మద్దతు

### తండ్రిగారి ఆదర్శాలను, విలువలను నేటి తరం ముందుకు తీసుకెళ్లే ప్రక్రియ







అక్షర విజేత మంగళగిరి:
వీర్లపాలెం, మంగళగిరి నియోజకవర్గం,మానవత్వానికి అంకితం అయిన పునర్జన ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ మరో విశిష్టమైన సేవా దిశగా అడుగులు వేసింది.ఈ రోజు మంగళగిరరి నియోజకవర్గంలోని వీర్లపాలెం గ్రామంలో,ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకతగా నిలిచింది ఈ ప్లాంట్‌ను పునర్జన ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ %వీణ% శ్రీ బొమ్మ తాతి రెడ్డి గారు,తమ తండ్రి గారు కీ.శే. బొమ్ము రామిరెడ్డి గారి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేయడం.పునర్జన ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ దేశంలో ప్రఖ్యాత క్యాన్సర్ ఇమ్యునోమాడ్యులేషన్ డ్రగ్ మానుఫ్యాక్చరింగ్ సంస్థగా గుర్తింపు పొందిన సంస్థ.ఆరోగ్యమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సంస్థ, ఈ సేవా కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు నూతన అడుగు వేసింది.ఈ ప్రారంభోత్సవానికి గ్రామ పెద్దలు, నాయకులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బొమ్ము తాతి రెడ్డి గారి ఈ సేవా చర్యను అభినందించారు. ఈ సందర్భంగా బొమ్ము తాతి రెడ్డి గారు మాట్లాడుతూ: ఆరోగ్యానికి ఆల్కలైన్ నీటి ప్రాధాన్యం సహజంగా %=.ూ% వాటర్‌లో %జూ౧% స్థాయి 6.5 ఉంటుంది.కానీ మానవ శరీరానికి ఆరోగ్యంగా ఉండాలంటే 7.5 పైగా %జూ౧% విలువ అవసరం మానవ శరీరానికి 7.5 కంటే అధిక %జూ౧% కలిగిన నీరు మరింత ఆరోగ్యకరమైనదిగా భావించబడుతుంది.ఈ ప్లాంట్ నీరు పీహెచ్ విలువ 10గా ఉండేలా ప్లాంట్‌ను అభివృద్ధి చేశారు.ఇది శరీరంలోని యాసిడిటి తగ్గించి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్షణాలతో ఉంటుంది. అనేక రకాల జీవాణు, రోగాలను తగ్గించడంలో ఆల్కలైన్ వాటర్ కీలక పాత్ర పోషించనుంది.నాన్నగారు బొమ్ము రామిరెడ్డి గారు జీవితాంతం ప్రజల సేవనే ఆశయంగా తీసుకున్నారు.ఆయనను స్మరించుకునేందుకు మేము ఈ నీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేశాం.ఇది మా కుటుంబానికి గౌరవం మాత్రమే కాదు%ౌ% మా బాధ్యత కూడా!"



# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

### అర్జీలు పరిష్కార తీరు పారదర్శకంగా, నాణ్యతతో ఉండాలి

### పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలు 377-జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి


అక్షరవిజేత., ఏలూరు:-
పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవచూపాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తో పాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జడ్పీ సీఈవో యం.శ్రీహరి,డీఆర్డీఏ పీడీ ఆర్.విజయరాజు,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ యం.ముక్కంటి,డిఇఓ ఎం. వెంకట లక్ష్మమ్మ, సర్వే ఏడి అన్సారీ, ఎస్‌డీసి కె.భాస్కర్ అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలనుంచి 377 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆయా శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. పీజేఆర్ ఎస్ లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సరళిపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు క్షేత్ర స్థాయిలోనే మంచి పరిష్కార మార్గాలు చూపించి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు.

**అందిన అర్జీలలో కొన్ని..**

ఏలూరు రూరల్ గుడివాకలంక కు చెందిన ఎం. ఎస్తేరురాణి అర్జీనిస్తూ మూగ, చెవిటి కలిగివున్న తనకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఉంగుటూరు మండలం గోపినాద్ పట్నానికి చెందిన కె. సత్యనారాయణ అర్జీనిస్తూ ఒక వ్యక్తి తన భూమిని ఆక్రమించారని ఈ విషయంపై తగు చర్యులు తీసుకోవాలని కోరారు. ఉంగుటూరు మండలం చిన్నవెల్లమిల్లికు చెందిన ఆకుల వెంకటలక్ష్మి అర్జీనిస్తూ వృద్ధాప్య పెన్షన్ పొందుతూ తన భర్త మరణించారని, కావున నాజీవనాధారానికి వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. లింగపాలెం మండలం అయ్యప్పరాజు గూడెం చెందిన పి. వీరవెంకయ్య అర్జీనిస్తూ తనపేరుపై ఉన్న భూమిని ఆన్లైన్ చేయాలని కోరారు. ఉంగుటూరు మండలం ఎర్రమిల్లిపాడుకు చెందిన ఎల్. శ్రీనివాసరావు అర్జీనిస్తూ తన వ్యవసాయభూమికి ఫార్-1బి వచ్చిందని అయితే అడంగళ్ కాపీనికూడా ఇప్పించాలని కోరారు. జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెంకు చెందిన పి. నాగరాజు అర్జీనిస్తూ తన భూమిని సర్వేచేయించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేటు సిబ్బంది పాల్గొన్నారు.

# కెఎల్ యు లో మహిళా సిబ్బందికి డిజిటల్ పేమెంట్‌ల గురించి అవగాహన.

### సదస్సు కు హాజరైన సిఎల్ ఆర్ సిబ్బందితో ఉమెన్ డెవలప్మెంట్ సెల్ బృందం.



అక్షర విజేత వడ్డేశ్వరం:
కెఎల్ యూ సిఎల్ఆర్ (కాంట్రాక్టు ) మహిళా సిబ్బంది కోసం ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ టీం సోమవారం నాడు డిజిటల్ పేమెంట్ ల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో సామాన్య మహిళలకు సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ హక్కుల ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు పూర్వ విద్యార్థుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని ఒక ప్రకటనలో తెలిపారు. ఉమెన్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా మహిళల సామర్థ్యాన్ని పెంపొందించడం వలన మహిళలు దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ముఖ్యంగా డిజిటల్ పేమెంట్ లు మహిళా సిబ్బందికి ఆధునిక కార్యాలయ పరిసరాల్లో, సోషల్ మీడియా వాడుకలో, ఆన్‌లైన్ సేవల వినియోగంలో, డిజిటల్ భద్రత కాపాడుకోవడం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా డిజిటల్ సాంకేతికతలో మహిళల భాగస్వామ్యం, ఆన్‌లైన్ భద్రత, డిజిటల్ సాధికారత సాధించడానికి ఎదురయ్యే సవాళ్లను అధిగమించే మార్గాలు వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్.ఎస్.ప్రసాద్, ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య, పూర్వ విద్యార్థుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని, అలాగే ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కో-కన్వీనర్ డాక్టర్ ఎన్. శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులకు ఫిజియోథెరపీ సేవలు....



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం భవిత కేంద్రంలో చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రములో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ టివిఎస్ సోమేశ్వరరావు చిన్నారులకు అవసరమాగు పలు వ్యాయామాలు చిన్నారుల చేత చేయించారు. కేంద్రంలోని నేర్చుకున్న విద్యను ఇంటి వద్ద చేయటం వలన అంగవైకల్యం తగ్గించవచ్చని అన్నారు. మండలంలో మిగిలిన వారు ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. చిన్నారులు తల్లిదండ్రులను ఇంటి వద్ద సేయు వ్యాయామాలు, పౌష్టికాహారం ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎం ఈ ఓ-2 రామకృష్ణ భవిత కేంద్రాన్ని విజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు, ఐ ఈ ఆర్ పి లు ఎం రాంబాబు , స్కూల్ హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు శాఖా మంత్రి కుమారస్వామిని కలిసిన ఎంపీ శ్రీభరత్

### --తొలగించిన కాంట్రాక్టు ఉద్యోగులను మళ్ళీ పునర్నియామకం చేయాలి అని కోరిన ఎంపీ శ్రీభరత్::

### --స్టీల్ ప్లాంట్ కు పూర్తిస్థాయి ఉద్యోగుల నియామకం చేయాలి అని విజ్ఞప్తి

అక్షర విజేత. విశాఖ బ్యూరో:: విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ ఈరోజు న్యూఢిల్లీలో కేంద్ర ఉక్కు మరియుపరిశ్రమల మంత్రి శ్రీ హెచ్.డి. కుమారస్వామిని కలిసి విశాఖ స్టీల్ ప్లాంట్ (%=×చీ%) కు సంబంధించిన ముఖ్యమైన సమస్యలను ఆయన దృష్టి కి తీసుకువెళ్లారు,ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కీలకంగా పనిచేసిన ఆర్ కార్డులు కలిగిన కాంట్రాక్ట్ ఉద్యోగుల పునర్నియామకాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు,అలాగే స్టీల్ ప్లాంట్ లో ఉన్న కేంద్రీయ విద్యాలయాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు బదిలీ చేయాలని, తద్వారా విద్యార్థులకు స్థిరమైన విద్యా సదుపాయాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు,ఇక ప్లాంట్ పరిధిలో నడుస్తున్న విమల విద్యాలయం సిబ్బందికి వాలంటరీ రిటైర్మెంట్ స్కీం (%ఎ=ూ%) అమలుచేయాలని, తద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పించాలని సూచించారు, సంస్థలో పూర్తిస్థాయి ఉద్యోగుల నియామకం అత్యవసరమని, దీనివల్ల ప్రమోషన్లు, ఉత్పత్తి సామర్థ్యం, ముడిసరకుల లభ్యత వంటి వ్యూహాత్మక అంశాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని మంత్రికి వివరించారు,
ఎంపీ శ్రీభరత్ తీసుకెళ్లిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిగణించి చర్యలు తీసుకుంటామని ఉక్కు శాఖా మంత్రి పేర్కొన్నారు,ఈ సమస్యల పరిష్కారానికి మంత్రిత్వ శాఖ తరఫున పూర్తి మద్దతుతో ముందుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు.



# గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల చలో కలెక్టరేట్ ధర్నా...

## గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులకు నష్టపరిహారంలో తీవ్ర అన్యాయం-సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలి.. 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలి.

## గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో భూ నిర్వాసిత రైతులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం.

## రైతులకు న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి హామీ..-భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తాం..

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ హెచ్చరిక..

అక్షరవిజేత., ఏలూరు:-

ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణం జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే కు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని, అండర్ పాస్ బ్రిడ్జిలు, ఉచిత బోర్లు వంటి రైతులు,ప్రజల సమస్యలు పరిష్కరించాలని, భూములు కోల్పోతున్న రైతులకు ఆర్బిటేషన్ల ద్వారా ప్రైవేట్ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలని,2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసత పోరాట కమిటీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల చలో కలెక్టరేట్ ధర్నా నిర్వహించారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ముందు కదం తొక్కారు. రైతులు కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించుగా పోలీసులు అడ్డుకున్నారు. కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. రైతుల పట్ల చిన్నచూపు తగదంటూ పోలీసులపై మండిపడ్డారు.

ఈ ధర్నాను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణం చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే లో రైతులు పచ్చటి సారవంతమైన భూములను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సేకరణలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రైవేట్ మార్కెట్ విలువకు రైతుకు ఇచ్చిన పరిహారానికి సంబంధం లేదన్నారు. గతంలో ఆర్బిటేషన్ల ద్వారా తగు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం పరిహారం పెంచలేదన్నారు. హైవే నిర్మాణం పూర్తి కావస్తున్నదని, జిల్లాలో చింతలపూడి, టీ నర్సాపురం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాలు, తూర్పుగోదావరి జిల్లాలో గోపాలపురం,దేవరపల్లి మండలాల గుండా దాదాపు 31 గ్రామాలు మీదుగా హైవే నిర్మాణం జరుగుతుందన్నారు.ఈ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ లేదని చెప్పడం అన్యాయమన్నారు. రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద చెట్లు పెంచుతారని, వాటి బాగోగులకు అటు ఇటు మట్టి రోడ్డు ఉంటుందని, దాన్ని గ్రావెల్ రోడ్డు గా మార్చి రైతులకు ఉపయోగకరంగా తీసుకువస్తామని గతంలో హామీ అమలు కాలేదని చెప్పారు. అయితే ప్రస్తుతం మట్టి రోడ్డు కూడా రైతులకు అందుబాటులో లేదన్నారు. సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించకపోవడంతో చాలాచోట్ల రైతుల తమ పొలాలకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయన్నారు.పుంత రోడ్లు చాలా చోట్ల క్లోజ్ అయ్యాయన్నారు.కొన్ని గ్రామాల ప్రజలకు గ్రామాల మధ్య రహదారులు మూసుకుపోయాయని వివరించారు.దీని వలన రైతులు, గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అన్ని గ్రామాలకు సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.ఆర్బిట్రేషన్ల ద్వారా భూములు కోల్పోతున్న రైతులకు ప్రైవేట్ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం పెంచి న్యాయం చేయాలని, భూసేకరణ వలన రైతులే కాకుండా కౌలు రైతులు, కూలీలు, చేతివృత్తిదారులు కూడా నష్టపోతున్నారని,2013 భూ సేకరణ చట్ట ప్రకారం వీరికి న్యాయం చేయాలని కోరారు. ఆర్బిరిటేషన్ల ద్వారా భూములు కోల్పోతున్న రైతులకు తగిలి పరిహారం అందించి ఆదుకోవాలని లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు దేవరపల్లి సత్యనారాయణ, వామిశెట్టి హరిబాబు,కె. నాగేశ్వరరావు, శీలం రామచంద్రరావు, కొట్టు కనక నరసింహారావు, వందనపు సాయిబాబా, గోలి నర్సిరెడ్డి, కంచర్ల శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ 2022లో మన జిల్లా కలెక్టరేట్ లో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ గారి సమక్షంలో సమావేశం జరిపి అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. తగినంత ఎత్తులో అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం, ఉచిత బోర్లు, విద్యుత్తు లైన్లు, ఉద్యాన వ్యాపార పంటలు కోల్పోయిన వారికి తగిన పరిహారం వంటి అనేక హామీలు ఇచ్చారని ఇచ్చిన హామీలు నెరవేరలేదన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులకు మరియు హైవే నిర్మాణం వలన వస్తున్న సర్వీస్ రోడ్లు, అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం వంటి సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ భూ నిర్వాసిత రైతుల ఆందోళనకు సంఘీభావం ప్రకటించారు.

**జిల్లా కలెక్టర్ వినతిపత్రం.. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ రైతులతో చర్చలు**

ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి సమస్యలతో కూడా వినతిపత్రం అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందించి సమస్యలపై రైతులతో చర్చించారు. గ్రామాల వారీగా సమావేశాలు జరిపి భూ నిర్వాసిత రైతుల సమస్యలు అధ్యయనం చేసి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు గోలి సత్తిరెడ్డి, మందలపు నాగలింగం, కేవీవీ సత్యనారాయణ, ఐ. ప్రదీప్ రాజు, అందుగుల మోహన రావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోన శ్రీనివాసరావు, బొడ్డు రాంబాబు, లావేటి సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

**డిమాండ్స్ :**

1. గ్రీన్ ఫీల్డ్ హైవే కు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించేలా తమరి ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలి. అన్ని గ్రామాలకు, రైతుల వెళ్లే అన్ని పుంత రోడ్లకు సర్వీసు రోడ్లు నిర్మాణం చేయాలి. వరికోత



మిషన్లు వంటివి వెళ్లేలా తగినంత ఎత్తు, వెడల్పులతో అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం చేయాలి.
2. భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి. పట్టిసీమ ఎత్తిపోతల పథకం తరహాలో రైతులకు పరిహారం అందించాలి.
3. తక్కువ పరిహారం నిర్ణయిస్తూ ఇచ్చిన అవార్డును తిరస్కరిస్తూ రైతులు దాఖలు చేసిన ఆర్బిట్రేషన్ పిటీషన్లు విచారణ పూర్తిచేసి పరిహారం పెంచి ఇవ్వాలి.
4. వ్యవసాయ బోర్లు కోల్పోయిన రైతులకు ఉచితంగా బోర్లు వేయాలి. రైతులు కోరిన మేరకు విద్యుత్ లైన్లు మార్చాలి.
5. ఆయిల్ పామ్, కొబ్బరి, టేకు, జామ తదితర ఉద్యాన, వ్యాపార పంటలకు తగిన పరిహారం నిర్ణయించి ఇవ్వాలి.
6. గ్రామ సభలు నిర్వహించి భూనిర్వాసిత రైతుల సమస్యలను, ఆయా గ్రామాల ప్రజల సమస్యలను పూర్తిగా పరిష్కరించాలి.

# కలెక్టరేట్ ఎదుట కదంతొక్కిన జర్నలిస్టులు

## -:-ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ల ఫెడరేషన్ డిమాండ్స్ డేకు అనూహ్య స్పందన

## --14 డిమాండ్స్ తో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పణ

అక్షర విజేత విశాఖ బ్యూరో:: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు విశాఖపట్నం జిల్లా ఫెడరేషన్ యూనిట్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్,ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లు సోమవారం కలెక్టరేట్ ఎదుట డిమాండ్ల సాధనకై నినాదాలు చేస్తూ కదం తొక్కారు, 14 డిమాండ్లపై జర్నలిస్టులు నినాదాలు చేశారు,, శాంతి యుత నిరసన ప్రదర్శన అనంతరం జిల్లా కలెక్టర్ హరేంధ్ర ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు,ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన జరగనున్న మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేసి ప్రభుత్వం ఆమోదించాలని కోరారు.ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,అక్రిడేషన్లు,బీమా సదుపాయం,పింఛన్లు జారీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ సమస్యలు గుర్తించి జర్నలిస్టు ల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని అలా కాని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు..ఇప్పటికే రాష్ట్ర మంత్రులకు జర్నలిస్టుల సమస్యలను విశాఖపట్నంలో వివరించామని శ్రీనుబాబు పేర్కొన్నారు,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా యూనిట్ అధ్యక్షులు



పోతుమహంతి నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఏసీ. బస్సుల్లో ప్రయాణించే సదుపాయం కల్పించాలని,ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, సమాచార శాఖ అన్ని విధాలా జర్నలిస్టులకు సహకరించాలని కోరారు,జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, పింఛన్ సదుపాయం కల్పించాలని, రైల్వే పాసులు జారీ చేయాలని,జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్టుల సంఘాలకు ప్రాతి నిధ్యం కల్పించాలని,జర్నలిస్టుల కోసం వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ. సాంబశివరావు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిఎస్ ప్రసాద్, ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్ ఎన్ రామకృష్ణ వై.రామకృష్ణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, త్రినాథ్, నాయుడు, ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి నగేష్ బాబు,ఆనంద్,స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీ ఎస్ జగన్మోహన్,కోశాధికారి కేవీ శర్మ,సంయుక్త కార్యదర్శి బీ ప్రసాద్,కార్యనిర్వాహక సభ్యులు అరుణ్ భాస్కర్ (హరి),వీ గణేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# వాహన చోధకులు విధిగా రహదారి భద్రతా నియమాలు పాటించాలి

## పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న బాబు-శ్రీ ప్రకాష్ లో విద్యా సంస్థలో విద్యార్థులు, డ్రైవర్లకు అవగాహన సదస్సు

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :







వాహన చోదకులు విధిగా రహదారి భద్రతతో పాటు ట్రాఫిక్ నియమాలు పాటించాలని స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న బాబు సూచించారు. ఇక్కడి శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల ఆవరణలో సోమవారం ఆయన విద్యార్థులు,డ్రైవర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పన్న బాబు మాట్లాడుతూ రహదారి భద్రతతో పాటు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడం వలన ప్రమాదాల నివారణతో పాటు అతి విలువైన ప్రజల ప్రాణాలను కాపాడటానికి వీలు కలుగుతుందన్నారు. దీనివలన ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో పాటు రవాణా సులభతరం అవుతుందన్నారు. దీనితో ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణం అనుభూతి లభిస్తుందని సిఐ అప్పన్న బాబు తెలిపారు.ప్రధానంగా వాహన చోదకులు వేగ పరిమితిని పాటించాలన్నారు.బైక్ లపై వెళుతున్నప్పుడు హెల్మెట్, 4 చక్రాల వాహనంపై వెళుతున్నప్పుడు సీట్ బెల్ట్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రహదారిపై సిగ్నల్ పాయింట్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్ సహా గుర్తులను విధిగా గమనించాలని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న బాబు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,వాహన చోధకులు, పోలీస్ సిబ్బంది దేవమ్మ,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లి పీఏసీఎస్ చైర్ పర్సన్ గా కొప్పిశెట్టి బుజ్జి పదవీ బాధ్యతల స్వీకరణ

## -పదవీ బాధ్యతల స్వీకారోత్సవానికి హాజరైన కూటమి నేతలు

అక్షర విజేత నక్కపల్లి :మండల కేంద్రం నక్కపల్లిలో గలప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) నూతన అధ్యక్షుడిగా టిడిపి నేతకొప్పిశెట్టి బుజ్జి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్ అధ్యక్షతన పిఎసిఎస్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో సోమవారం జరిగిన కార్యక్రమంలో సహకార చట్టం నియమ నిబంధనలకు లోబడి సొసైటీ సీఈవో శ్రీనివాస్ సమక్షంలో నూతన పాలకవర్గం మినిట్స్ పుస్తకంలో సంతకాలు చేశారు.పిఎసిఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి తో పాటు పాలకవర్గ సభ్యులుగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరి శ్రీనువాస్ రావు సహా మనబాల కొండ బాబు పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట





నగేష్,టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు,మండల టిడిపి అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు,ఆ పార్టీ సీనియర్ నాయకులు కూరందాసు నూకరాజు,కొప్పిశెట్టి కొండబాబు,మాజీ సర్పంచ్ మీసాల బాబులు, గోసల శ్రీకాంత్,తోలేటి శ్రీను,పాయకరావుపేట మండల టిడిపి నాయకులు గొర్రెల రాజబాబు, కూటమి పార్టీల నాయకులు, అభిమానులు సహా పిఎసిఎస్ సిబ్బంది తదితరులు
పాల్గొన్నారు.

# పిఎసిఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం

అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:ఏలేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ హాజరయ్యారు. అనంతరం పిఎసిఎస్ అధ్యక్షుడు సూతి బూరయ్య, సభ్యులతో ముందుగా రిజిస్టర్లో సంతకాలు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ పాలకవర్గం సొసైటీ అభివృద్ధికి, రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కారానికి తోడ్పాటు అందించాలని నూతన పాలకవర్గాన్ని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, జనసేన నాయకులు మేడిశెట్టి బాబి, కౌన్సిలర్లు



బొద్దిరెడ్డి గోపి,అలమండ చలమయ్య,బిజెపి నాయకుడు సింగిలి దేవి సత్యరాజు,బద్ది రామారావు,చిక్కాల లక్ష్మణరావు,ఎంపీటీసీ కొప్పుల బాబ్జి, బ్యాంకు రాజు,గట్టెం వెంకటరమణ, జ్యోతుల శ్రీనివాస్ సూతి బాబులు,చందువొలు రాజా,పాలకవర్గ సభ్యులు వైభోగుల సుబ్బారావు,కొప్పిశెట్టి సూరిబాబు తదితర కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ లో సొసైటీ రైతులకు విరివిగా పంట రుణాలు

## -నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి

అక్షర విజేత నక్కపల్లి :
ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఏసిఎస్) పరిధిలోని రైతులకు మరిన్ని పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లుపిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి తెలిపారు. స్థానిక పిఏసిఎస్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో సోమవారం ఆయన చైర్పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాలకవర్గ సభ్యులు సొసైటీ సీఈవో శ్రీనివాస్ సహ సిబ్బందితో ఖరీఫ్ పంట రుణాల మంజూరుపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులకు తక్కువ వడ్డీకి అవసరమైన పంట రుణాలను అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పిఏసిఎస్ చైర్ పర్సన్ బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు,మండల టిడిపి అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు కూరందాసు నూకరాజు,కొప్పిశెట్టి కొండబాబు,నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన పిఏసిఎస్ సభ్యులు కోసూరి శ్రీనువాస్ రావు మనబాల కొండ బాబు, మాజీ సర్పంచ్ మీసాల బాబులు,గోసల శ్రీకాంత్,తోలేటి శ్రీను,పాయకరావుపేట మండల టిడిపి నాయకులు గొర్రెల రాజబాబు, కూటమి పార్టీల నాయకులు, అభిమానులు సహపిఏసిఎస్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.



# హిందూ ధర్మ రక్షణయే దేశానికి రక్షణ

అక్షర విజేత జీలుగుమిల్లి,
హిందూ ధర్మ రక్షణ దేశానికి రక్షణ అని చాటి చెప్పే లాగా వాడ వాడల్లోనూ హిందూ ధర్మము యొక్క విశిష్టత దేవాలయాల ఆవశ్యకత గురించి అవగాహన చేయడం రాబోయే రాఖీ పౌర్ణమి సందర్భంగా హిందువుల మధ్య ఆత్మీయ అనుబంధాలను పెంచడం హిందూ ధర్మ రక్షణయే దేశానికి రక్షణ అని చాటి చెప్పే లాగా రక్షాబంధన్ ఉత్సవాలు జరగాలని జిల్లా సమరసత సేవా ఫౌండేషన్ కన్వీనర్ తిప్పా బొట్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. జీలుగుమిల్లి శ్రీ అభి ఆంజనేయ స్వామి ఆలయం నందు సమరసత సేవా ఫౌండేషన్ మండల సమావేశం ఎస్ఎస్ఎఫ్ సహ కన్వీనర్ తెల్లం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా రామకృష్ణ విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి కృష్ణమోహన్, గుడ్ల రాంబాబు, రేపాక గోపాలం, ఉకా సూర్య చంద్రరావు, బొంతు రామకృష్ణ, కోలా లక్ష్మణ్, శ్రీనివాస్ గాంధీ, తెల్లం సింగరాజు,ధర్మ ప్రచారక్ మంగళగిరి సతీష్ వేదుల జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ కార్యకలాపాల నిర్వహణకు నూతన కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభం.









అక్షర విజేత పల్నాడు జిల్లా
ఈరోజపల్నాడు జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాసరావు ఐపిఎస్ ఆధ్వర్యంలో నరసరావుపేటలోని పల్నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించబడిన ఆధునిక కాన్ఫరెన్స్ భవనాన్ని గుంటూరు రేంజ్ ఐజీ శ్రీ సర్వశ్రేష్ట త్రిపాఠి ఐపీఎస్ ఘనంగా ప్రారంభించారు.లి
వేద మంత్రోచ్చారణ నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో,ఐజీ కి జిల్లా పోలీసు అధికారులు పోలీస్ గార్డుతో గౌరవ వందనం సమర్పించగా, ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ ఐజీ కి భవన నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను అందిస్తూ, శ్రద్ధగా వెంట ఉన్నారు.
ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ...
నూతనంగా నిర్మించబడిన ఈ కాన్ఫరెన్స్ హాల్ పోలీస్ శాఖకు చాలా ఉపయోగకరంగా ఉండనుందని, ముఖ్యంగా క్రైమ్ రివ్యూలు, శాఖాపరమైన అంతర్గత సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.అనంతరం, ఐజీ జిల్లాకు చెందిన ముఖ్యాధికారులతో కలిసి భవనాన్ని పరిశీలించి మొదటి క్రైమ్ రివ్యూ సమావేశాన్ని నూతన హాలులో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...
ఈ రోజు పోలీసు జిల్లా ప్రధాన కార్యాలయం ఆవరణలో కాన్ఫరెన్స్ హాలు నిర్మించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ కాన్ఫరెన్స్ హాల్ ద్వారా ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన కలిగించాలని తెలిపారు.జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ మాట్లాడుతూ...ఈ హాల్‌ను ఉపయోగించి బ్యాంకర్లతో సంబంధిత భద్రతా సమీక్ష సమావేశాన్ని ప్రారంభ కార్యక్రమంగా చేపట్టనున్నట్లు తెలిపారు.
అలాగే, స్కూలు మరియు కాలేజీ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, మాదక ద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు, అలాగే మహిళల రక్షణ కోసం శక్తి టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.కార్యక్రమం అనంతరం భవన నిర్మాణానికి కృషి చేసిన పోలీసు అధికారులకు మరియు కలెక్టర్ కి దుస్సలువాతో సత్కరించి, మెమంటాలను ఐజి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రేంజ్ ఐజీ శ్రీ సర్వశ్రేష్ట త్రిపాఠి ఐపీఎస్ ,జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు , పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ , జిల్లా పోలీసు అధికారులు, ఏవో దుర్గా ప్రసాద్ సిబ్బంది, పాల్గొన్నారు.

# అరుణ జ్ఞానశేఖర్ అభ్యర్ధి కి బీఫారం అందజేత.



అక్షరవిజేత.రామకుప్పం
మండల పరిధిలోని మనేంద్రం పంచాయతీ ఎంపీటీసీ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న అరుణ జ్ఞానశేఖర్ రెడ్డి కు సోమవారం తెలుగుదేశం పార్టీ బీఫారంను ఎమ్మెల్సీ,ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మరియు ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేశారు ఇటీవల మండల అధికారులు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రామకుప్పం మండలం పరిధిలోని మణింద్రం ఎంపీటీసీ( జనరల్ లేడీ)స్థానానికి ఉప ఎన్నికలు జరపాలని ఆదేశాలు జారీ చేశారు,ఈ స్థానానికి గాను మొత్తం ముగ్గురు నామినేషన్లు వేయగా అందులో ఇద్దరి నామినేషన్లు ఎన్నికల అధికారులు వివిధ కారణాలవల్ల తిరస్కరించారు. తుదకు తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి అరుణ జ్ఞాన శేఖర్ నామినేషన్ పత్రం సక్రమంగా ఉండడంతో ఎన్నిక ఏకగ్రీవం అయ్యే పరిస్థితిలో ఏర్పడ్డాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ రెడ్డి నరసింహులు,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునుస్వామి, మాజీ మండలాధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చిన్ని కృష్ణ, మాజీ రెస్కో డైరెక్టర్ చలపతి, యూనిట్ ఇంచార్జ్ సీతాపతి,ముఖ్య నేతలు నందా రెడ్డి, గంటలపగౌడ్, వెంకటరమణ, మంజునాథ్ రెడ్డి, భానుమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# రైతును రారాజును చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యం

## -ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.



అక్షరవిజేత,రామకుప్పం :
రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసి రైతును రారాజను చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమని ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మరియు ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం పేర్కొన్నారు. సోమవారం రామకుప్పంలో సింగల్ విండోనూతన చైర్మన్ గా మహమ్మద్ రఫీ మరియు డైరెక్టర్లుగా సురేష్, జయప్పలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు కావలసినటువంటి వివిధ రకాల రుణాలు తోపాటు పంటల సాగుకు నాణ్యమైన గిట్టుబాటు ధరకు ఎరువులను అందించేందుకు సింగల్ విండోలను చంద్రబాబు నాయుడు బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు, కుప్పం నియోజకవర్గంలో రైతులు ఆధునిక వ్యవసాయంపై దూసుకెల్లడం వెనక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి ఎంతో ఉందన్నారు రైతులకు గత ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించక నిర్లక్ష్యం చేయడంతో ప్రస్తుతం సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులను ఆదుకుంటున్నట్లు చెప్పారు, కుప్పం నియోజకవర్గంలో ఆధునిక వ్యవసాయ పంటలు సాగు చేసి విదేశాలకు ఎగుమతి చేసే ఘనత కుప్పం రైతులకు దక్కిందన్నారు ఇందుకు ఆధునిక వ్యవసాయాన్ని ఇజ్రాయిల్ తరహాలో అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించి ఆధునిక పరికరాలతో వ్యవసాయాన్ని సుల్భద్ర పద్ధతిలో చేయడం జరిగిందన్నారు అదేవిధంగా రామ్ కుప్పం బజారు వీరి గుండా డప్పుల వాయిస్తూ భాను సంచాలు పేల్చి భారీగా ఊరేగించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు మునస్వామి, ఆనంద రెడ్డి,ఆంజనేయరెడ్డి,సీతాపతి, నరసింహులు, నారాయణ, చలపతి ,చిన్న కృష్ణ, గుర్రప్ప, రామమూర్తి,కామరాజ్ నాయక్,కృష్ణ నాయక్, కుప్పం రాజకుమార్ ,సత్తేంద్ర,ప్రేమకుమార్, గంటల గౌడు,నరేష్,హరీష్,సుగుణమ్మ,అనసూయమ్మ, అల్లి శ్రీను,జైఈ,రఘు,భూపతి,నాగభూషణం,రవిరెడ్డి, అల్లి శ్రీను,వెంకటాచలం,నవీన్,వెంకటరమణ,అవినాష్,తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేట షుగర్ ఫ్యాక్టరీ రైతుల సమస్యలపై సిబిఐ పూర్వ జెడీకి నేతల వినతిపత్రం

### సీబీఐ పూర్వ జేడీ లక్ష్మీనారాయణను సత్కరించిన జనసేన నేత తోట నగేష్, కాంగ్రెస్ నాయకులు జగత శ్రీనివాస్





అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :
అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేట పరిధిలో ఉన్న తాండవ షుగర్ ఫ్యాక్టరీ సంబంధిత రైతుల సమస్యలపై జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నాగేష్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాసరావు సహా పలువురు నాయకులు సిబిఐ పూర్వ జెడిలక్ష్మీనారాయణక్ను వినతిపత్రం అందజేశారు. సీబిడీ పూర్వ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ సోమవారం విశాఖపట్నం నుండి వస్తూ మార్గమధ్యలో ఇక్కడి రఘుపతి కన్వెన్షన్ హాల్ వద్ద విరామం తీసుకోవడం కోసం కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నాగేష్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగత శ్రీనివాస్ సహా పలువురు నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు తోట నగేష్, జగత శ్రీనివాసరావులు ఇక్కడ గల షుగర్ ఫ్యాక్టరీ సిబ్బందికి వేతన బకాయిలు, యాజమాన్య సమస్యలు తదితర కీలక అంశాలను వివరించారు.



ఈ కార్యక్రమంలో భాగంగా
నాయకులు తోట నగేష్ జగత శ్రీనివాసరావులు సి.బి.ఐ పూర్వ జెడి లక్ష్మీనారాయణ కు పుష్పగుచ్చాలు అందజేసే శాలువాతో ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రైతు ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్గా బాలాజీ ప్రమాణ స్వీకారం మహెూత్సవం...

## యనమల రామకృష్ణుడు సమక్షంలో...

అక్షర విజేత కోటనందూరు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని పాతబజారు వీధి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి కొలువుదీరింది.సీనియర్ నేత కుక్కడపు బాలాజీ నేతృత్వంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది.టౌన్ టీడీపీ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి అద్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి
ముఖ్య అతిథిగావిచ్చేసిన విచ్చేసిన టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, అతిథిగా మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు హాజరై ప్రముఖ వ్యాపారవేత్త చక్కా తాత బాబు, కూటమి నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం యనమల సమక్షంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలక వర్గ చైర్మన్ గా కుక్కడపు బాలాజీ, సభ్యులుగా దర్భా శ్రీనివాస్, ఉమ్మిడి వెంకటరమణ,చల్లకొండ సత్య సుధాకర్, వీవీఎస్ బీబీ సీతారామరాజు,పురిపండ శ్రీనివాసశాంతి,మచ్చా రమ్య,బోడపాటి నాగమణి,సానపల్లి రమణమ్మ ,ముదుంబా
భాస్కరా చార్యులు ప్రమాణస్వీకారం చేసారు. ఈసందర్భంగా యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ ధర్మకర్తల మండలి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించి అందరిలో భక్తిభావం పెంపొందించేలా కృషి చేయాలన్నారు.భక్తుల అవసరాలను గుర్తించి వారి మనోభావాలకు అనుగుణంగా
అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు .ఆదాయం వనరులను సమకూర్చుకుని అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు.ధర్మకర్తల మండలిలో సామాజిక సమతుల్యం పాటించామన్నారు. ఈకార్యక్రమంలో చైర్ పర్సన్ నార్ల భువన సుందరి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ,గవర కార్పోరేషన్ డైరెక్టర్ మల్ల గణేష్, సీనియర్ నేతలు చింతంనీడి అబ్బాయి,సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్ మార్కెట్ కమిటీ అంకంరెడ్డి రమేష్
వైస్ చైర్మెన్ అద్దేపల్లి జానకీ బాలాజీ
చోడిశెట్టి గణేష్, వెలగా వెంకట కృష్ణారావు,గాడి రాజబాబు,
గొర్లి అచ్చియ్యనాయుడు, , సొసైటీ అధ్యక్షులు పోలిశెట్టి రామలింగేశ్వర రావు,పెనుముచ్చు నాగేశ్వరావు, లాయర్ కృష్ణ,కొయ్యా సూరిబాబు
చిటికెల శ్రీనివాసరావు కుసుమంచి సత్యనారాయణ , పరవాడ తాతబాబు ఆర్యవైశ్య ప్రముఖులు,కూటమి నాయకులు
పాల్గొన్నారు.







# ఉద్యాన శాఖ అధికారి విష్ణుప్రియ నిమ్మ చెట్లను పరిశీలన.



హనుమంతునిపాడు  మండలంలోని సీతారామపురం గ్రామంలో నిమ్మ తోటలను ఉద్యాన శాఖ అధికారిని విష్ణుప్రియ పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం నిమ్మ తోటలలో పులుసు పురుగు సమస్య ఎక్కువగా ఉందని గుర్తించడం జరిగింది. తెల్ల పులుసు పురుగు ఎక్కువగా ఆశించినప్పుడు నిమ్మ చెట్ల కాండంపై వేల సంఖ్యలో ఉండి సున్నం పూసినట్లుగా కనిపిస్తాయి ఇవి రసం పీల్చడం వలన కొమ్మలు ఎండిపోయి వీటి ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు చెట్లు కూడా చనిపోవడం జరుగుతుంది కాబట్టి వీటిని నివారణకు పోలీసు పురుగు ఆశించిన కొమ్మలను ఉండాలని తరువాత డైమిథోఎట్ లీటర్ నీటికి రెండు మిల్లీమీటర్లు కలిపి కాండం మరియు కొమ్మలపై పిచికారి చేయాలి. అలాగే నిమ్మ తోటలో కొమ్మ ఎండు తెగులు సమస్య ఎక్కువగా ఉంటుందని దీని నివారణ కొరకు తోటలలో యాజమాన్య పద్ధతులు చక్కగా పాటించాలని వీటిలో భాగంగా ఎండిపోయిన కొమ్మలను కత్తిరించడం కొమ్మలను కత్తిరించిన తర్వాత బ్లిత్సో మందిని పిచికారి చేయాలని , తోటలలో కలుపును ఎక్కువగా ఉంచకూడదని, డ్రిప్పు పద్ధతి ద్వారా నీటిని అందించాలని తెలియజేశారు. నిమ్మల ఎండు తెగులను కొంతవరకు తగ్గించడం కోసం 1 %ఎస్త్ర% ట్రైకోడెర్మా వీడే ను 90%ఎస్త్ర% ల పశువుల ఎరువుల్లో, 10 %ఎస్త్ర% పిండిలో కలిపి ఏదైనా చెట్టు కింద లేదా నీడ ప్రదేశంలో గుట్టగా వేసి ఏడు నుంచి పది రోజుల తర్వాత ట్రైకోడెర్మా వీరిడే తెల్ల బూజు లాగా మారాక నిమ్మ మొక్కల పాదుల్లో భూమి ద్వారా వ్యాప్తించే సూక్ష్మ జీవులను నివారణ చేయవచ్చు అని సూచించారు. అలాగే నిమ్మలో సూక్ష్మ ధాతువుల కోపాన్ని తగ్గించడానికి ఫార్ములా సిక్స్ ను లీటర్ నీటికి పది గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. నిమ్మ మొక్కలు సంవత్సరం పొడుగుతాం పూతను అందిస్తాయి దీని వలన సరైన దిగుబడులను రైతు పొందలేరు కావున ఒక్క సీజన్లో మాత్రమే అధిక దిగుబడులు పొందటం కోసం మొక్కలో ఒత్తిడి పెంచి పూతను తీసుకురావచ్చు దీనిని బహార్ పద్ధతి అంటారు. నిమ్మ పండ్లకు వేసవికాలంలో అధిక డిమాండ్ ఉంటుంది కాబట్టి వేసవిలో పండ్లు కోతకు వచ్చేలా బహార్ పద్ధతి ని పాటించడం వలన రైతు ఆదాయం పొందుతాడు. వేసవిలో కాయలు కోతకు రావాలి అంటే సెప్టెంబర్ అక్టోబర్ నెలలో నీటి ఎద్దడని మొక్కలకి అందించాలి. దీనికోసం ఆగస్టు నెలలో మొక్కలకు కొమ్మ్మ కత్తిరింపులు నిర్వహించి ఎండిపోయిన మరియు తెగుళ్లు వ్యాపించిన కొమ్మలను కత్తిరించి తర్వాత బ్లిత్సో లేదా బోర్డక్స్ మిక్చర్ ను పిచికారి చేయాలి. కొమ్మలు కత్తిరింపు తర్వాత 15 నుంచి 30 రోజులు నీటి ఎద్దడిని ఇచ్చి ఆకులు వాడు కట్టి రాలినప్పుడు చెట్ల చుట్టూ పాదులు చేసి పాదుల్లోని మట్టిని బాగా గుల్ల చేసి సరైన మోతాదులో ఎరువులను అందించి నీరు కట్టడం వలన పూత బాగా వస్తుంది. పూత వచ్చినప్పటి నుంచి నీటి తడులు బాగా అందించాలి మరియు ఎరువులు సూక్ష్మధాతువుల యాజమాన్యాన్ని చేపట్టాలీ ఇప్పుడు వేసవిలో మంచి దిగుబడును పొందుతారు.

అలాగే నిమ్మ పండ్లకు మార్కెట్ ధర తక్కువ ఉన్న సమయంలో రైతులు నష్టపోకుండా సోలార్ డ్రైయర్ పరికరాలను ఉపయోగించి నిమ్మకాయలను ఎండబెట్టి, ఎండిన నిమ్మ ముక్కలను మార్కెటింగ్ చేసుకోవడం వలన కొంతవరకు లబ్ధి పొందవచ్చు. సోలార్ డ్రైయర్ పరికరాలు ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీలో కలవని మండలంలో నిమ్మ తోటలు ఎక్కువ ఉన్నాయి కాబట్టి ఇలాంటి సోలార్ డ్రైయర్లను వాడి రైతులు లబ్ధి పొందగలరని సూచించారు.100 కేజీ ల కెపాసిటీ గల డ్రీర్స్ కు 1,40,000 రాయితీ ఉద్యాన శాఖ ద్వారాప్రభుత్వం అందిస్తుందని రైతులు దీనిని వినియోగించుకుని మద్ది పొందాలని సూచించారు.

అలాగే నిమ్మ పండ్లు ఆఫ్ సీజన్లో మార్కెట్ రేట్లు తక్కువ ఉన్నప్పుడు కొద్ది రోజులు కోల్డ్ రూమ్స్ లో నిల్వ చేసుకోవచ్చని, మార్కెట్ ధర పెరిగిన తర్వాత విక్రయించుకోవచ్చు అని తెలిపారు. ఇలాంటి కోల్డ్ రూమ్స్ కూడా ఉద్యాన శాఖలో 35% రాయితీలో కలవని సూచించారు. రై తులు ఉద్యాన శాఖ ద్వారా వచ్చిన సబ్సిడీలను వినియోగించుకోగలరని సూచించారు.ఈ కార్యక్రమం లో రైతులు మరియు ఆర్ ఎస్ కె  సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీసీతారాముల వారి ద్వితీయ వార్షిక.

హనుమంతునిపాడు  : మండలంలోని పాపిరెడ్డి పల్లి గ్రామ ఎస్సీ కాలనీలో శ్రీ సీతారాముల ద్వితీయ వార్షిక తిరుణాల కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి - రజనీ దంపతులు,ఈ కార్యక్రమంలో సీతారామ కళ్యాణంలో మండల తెలుగుదేశం నాయకులు చీకటి వెంకటసుబ్బయ్య  కుమారుడు అజయ్ కుమార్ దంపతులు శ్రీవారికి కళ్యాణం చేయటం జరిగినది. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి రజనీ దంపతులు పట్టు వస్త్రములు చదివించడం జరిగినది.ఈ కార్యక్రమంలో హనుమంతుని పాడు మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి కందుల వెంకట సుబ్బారెడ్డి రెడ్డెం తిరుపతిరెడ్డి గాయం తిరుపాల్రెడ్డి దేవి రెడ్డి రాజారామిరెడ్డి కుందూరు నారాయణరెడ్డి సుమిత్ర తిరుపతిరెడ్డి సూరపు రెడ్డి రామలింగారెడ్డి కూరాకు బాల నారాయణ ఆలా బసవయ్య మరియు నందనవనం గ్రామ తెలుగుదేశం నాయకులు పెంచికల రామకృష్ణ శ్రీనివాసరెడ్డి ఆకుపాటి శ్రీను మురహరి శ్రీనివాసులు మంగయ్య మారం రెడ్డి వెంకట్ రెడ్డి డీలర్ వెంకటేశ్వర్లుతదితర నాయకులు పాల్గొని సీతారాముల కళ్యాణం తిలకించటం జరిగినది.





# గాదంశెట్టి వేణుగోపాల్ మనవడు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

కావలి ,

కావలి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,30 వ వార్డ్ ఇంచార్జ్ ,వాసవి సేవన్ లయన్ సభ్యులు, గాధంశెట్టి వేణుగోపాల్ మనమడు మొదటి జన్మదిన వేడుకలు హెూటల్ వ్రిందా గ్రాండ్ లో ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బంధు మిత్రులు,టీడీపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మొండిదిన్నేపాలెం లో విశ్రాంతబ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఇంట్లో చోరీ



కావలి:

కావలి మండలం అనెమడుగు పంచాయతీ మజరా మొండిదిన్నెపాలెంలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన విశ్రాంత బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ద్రోణాదుల వెంకట సుబ్రహ్మణ్యం ఇంట్లో ఉన్న 20 సవర్ల బంగారం, ఒకటిన్నర కిలోల వెండి సామగ్రి, 11 వేల రూపాయలు దొంగిలించారు. ఆయన కుటుంబం రెండు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లారు. వారు ఇంట్లో లేరనే విషయాన్ని తెలుసుకున్న గుర్తుతెలియని వ్యక్తులు.. ఇంటి తలుపు తాళాలు పగులగొట్టి బీరువాల్లో ఉన్న నగదు, బంగారం ,వెండి వస్తువులు తీసుకెళ్లిపోయారు. సోమవారం మధ్యాహ్నం కావలి గ్రామీణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై బాజీబాబు ఘటనా స్థలానికి వెళ్లారు. క్లూస్టమ్ సాయంతో ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# కులమత బేధం చూడనది స్నేహం ఒక్కటే



ఆలమూరు,  కులమత భేదం చూడనిది, పేద, ధనిక భేదం లేనిది బంధుత్వం కన్నా గొప్పది స్నేహం ఒక్కటే అని ఆలమూరు మండలం చెముడులంక శ్రీ సత్య విద్యానికేతన్ ముఖ్య సలహాదారుడు జీజే పుత్ర కుమార్ అన్నారు. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులతో స్నేహితుల దినోత్సవ వేడుకలు జరిపారు. కేక్ కటింగ్ జరిపి, ఒకరిని ఒకరు చేతికి స్నేహితుల దినోత్సవ బ్యాండేజ్ లను కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఆస్తులు అంతస్తులు సంపాదించుకోవచ్చు. డబ్బు ఎంతైనా సంపాదించుకోవచ్చు కానీ మంచి స్నేహితుడిని మాత్రం సంపాదించుకోవటం కష్టం అన్నారు. సూర్యుని ప్రయాణం చీకటి పడేంతవరకు, అలల ప్రయాణం తీరం తాకెంత వరకు, ప్రేమ ప్రయాణం ద్వేషం పెరిగేంత వరకు, స్నేహం ప్రయాణం ఈ లోకం ఉన్నంత వరకు ఉంటుంది అని అన్నారు. స్నేహితుల దినోత్సవం పురస్కరించిన విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కడియపు స్థావరం పూల వర్తక సంఘం అధ్యక్షుడుగా గంధం దుర్గారావు.



కడియం,  కడియం మండలం కడియపుసావరం పుష్పలత పూలవర్తక సంఘం నూతన అధ్యక్షులుగా పూలవ్యాపారి గంధం దుర్గారావు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అధ్యక్షులుగా ఇప్పటివరకు పనిచేసిన చెన్నా శ్రీనివాసరావు తన బాధ్యతలను నూతన అధ్యక్షులు దుర్గారావుకు బధలాయించారు. స్థానిక పుష్పలత పూలవర్తక సంఘ భవనంలో కార్యవర్గ సమావేశం జరిగింది. నూతన అధ్యక్షులుగా ఎంపికైన దుర్గారావు మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా చరిత్ర, వందలాది మంది సభ్యులు గల ప్రతిష్టాత్మకమైన పూలవర్తక సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేసిన కమిటీ పెద్దలకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా కేశవరపు అర్జున్, సెక్రటరీగా మంగిన దుర్గారావు, జాయింట్ సెక్రటరీ గా వరగోగుల శ్రీను, జ్యోతుల వీరబాబు, సభ్యులు గా వేగిరౌతు మణికంఠ, గుండుపల్లి నగేష్, రాళ్ళపూడి చిన్నరాయుడు, గంధం చిన్నవెంకన్న, రావిపాటి నాగేశ్వరరావు, కేసన దుర్గారావు, కూసి సూర్యనారాయణ, గంధం వెంకన్నబాబు, తమల శేషగిరి, చలపల్లి శ్రీను, కామిరెడ్డి కృష్ణ, బోయిడి ఏడుకోండలు, సింగులూరి కృష్ణ, సాపిరెడ్డి దోరబాబు లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ కి సంఘ గౌరవ అధ్యక్షులు వరగోగుల వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ చెక్కపల్లి మురళీకృష్ణ,ఎంపిటిసి సాపిరెడ్డి దుర్గా కామేష్,  మాజీ సర్పంచ్ తుమ్మెద వరహాల రాజు, మాజీ ఎంపిటిసి రావిపాటి రామకృష్ణ, ఆకుల శ్రీధర్, పలువురు పూల రైతులు, వ్యాపారులు శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన అర్జున్, ప్రణీత్.



కడియం,  : మండల కేంద్రమైన కడియం గ్రామానికి చెందిన దాసరి నాగ వెంకట అర్జున్, రాజమహేంద్రవరానికి చెందిన ఎం ప్రణీత్ లు అండర్ 14 డబుల్స్ బాడ్మింటన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ నాగులకొండ వీరభద్రం తెలిపారు. ఇటీవల సికింద్రాబాద్ స్కూల్ గేమ్స్ ఐసిఎస్సి ఆంధ్రా తెలంగాణా రీజనల్ బాడ్మింటన్ డబుల్స్ లో అర్జున్, ప్రణీత్ లు మొదటి స్థానంలో నిలిచారని ఆయన తెలిపారు. తమిళనాడులో సెప్టెంబర్ 24, 25 తేదీలలో జరిగే జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో అర్జున్, ప్రణీత్ లు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. అర్జున్ తాతయ్య నానమ్మ దాసరి నాగభూషణం సత్యకుమారి లు, అదేవిధంగా ప్రణీత్ తల్లిదండ్రులు ఎం దీప, చలపతి లు అర్జున్ ప్రణీత్ లకు అభినందనలు తెలిపారు.

# భూగర్భంలో గ్యాస్ నిక్షేపాల కోసం "మిషన్ అన్వేషణ "

కావలి,



కావలి తీరప్రాంతంలో ఓయన్ జిసి వారు పెట్రోల్, గ్యాస్ నిక్షేపాల కోసం సర్వే చేపట్టారు. ఆ మేరకు త్రవ్వకాలు చేస్తున్న అడ్వంట్ కంపెనీ ప్రతినిధులు సోమవారం కావలి ఎం సన్నీ వంశి కృష్ణ రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ను కలిసి వివరాలు తెలిపారు.భూగర్భంలో పెట్రోలు డీజిల్ గ్యాస్ నిక్షేపాలు ఉన్నాయని ఉద్దేశంతో ఓ యన్ జి సి ఆదేశాల మేరకు జిల్లాలోని సముద్ర తీర మండలాల్లో మిషన్ అన్వేషణ పేరుతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు. కావలి అల్లూరు దగదర్తి బోగోలు విడవలూరు కొడవలూరు జలదంకి కలిగిరి వింజమూరు దుత్తలూరు తదితర మండలాలలో ఆయిలో నిక్షేపాలు ఉన్నాయని ఓ యన్ జి సి అధికారులు వారు సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు కనుక గ్రామస్తులు రైతులు ప్రతి ఒక్కరూ ఈ యొక్క సర్వే కి  మండల తహసిల్దార్ అందరూ సహకరించాలని ఎం సన్నీ వంశీకృష్ణ తెలియపరిచారని అడ్వంట్ కంపెనీ పిఆర్ఓ దూడల సుధీర్ పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో బకింగ్‌హామ్ కాలువ పునరుద్ధరణకు తక్షణ చర్యలు అవసరం -బీద

కావలి,




ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరంలో కాకినాడ నుండి తమిళనాడులోని చిదంబరం వరకు 420 కిలోమీటర్ల పాటు విస్తరించిన బకింగ్‌హామ్ కాలువ పునరుద్ధరణపై రాజ్యసభలో గౌరవ సభ్యుడు డా. బీద మస్తాన్ రావు యాదవ్ గళమెత్తారు.1806లో బ్రిటిష్ వారు నిర్మించిన ఈ కాలువ ఏటా వరదల నుంచి రక్షణ, సాగునీటి సరఫరా, ఉప్పు, అరణ్య ఉత్పత్తులు, బియ్యం వంటి వస్తువుల రవాణా వంటి అనేక అవసరాలను తీరుస్తూ శక్తివంతమైన జీవన రేఖగా నిలిచిందని అన్నారు.అయితే రైల్వే, రోడ్డు మార్గాలు అభివృద్ధి చెందడంతో కాలువ వినియోగం తగ్గిపోయింది. ఇప్పుడు ఈ కాలువ పూడిపోవడం, పరిశ్రమల మాలిన్యాలు, అక్రమ నిర్మాణాలు, వానాకాలపు నీటి కొరతల వల్ల నష్టపోయి ఖాళీ డ్రెయిన్‌లా మారిపోయిందని, ఇది జాతీయ జలమార్గం-4 లో భాగంగా గుర్తింపు పొందినప్పటికీ, దీనిని పునరుద్ధరించే దిశగా చర్యలు చేపట్టలేదని అన్నారు.స్వతంత్ర అధ్యయన నివేదిక ప్రకారం (%ణూ=%), ఈ కాలువ ద్వారా 2047 నాటికి 7.14 మిలియన్ టన్నుల సరుకులు రవాణా చేయవచ్చని, మొదటి దశలో ఆర్థిక అంతర్గత రాబడి 22.84% కాగా, సంపూర్ణ రూపంలో ఇది 34.27%కి పెరుగుతుందని  అన్నారు. ఇది నోటీసబుల్ లాజిస్టిక్స్ లాభాలు, వ్యవసాయ వినియోగదారుల కోసం ఖర్చుల తగ్గింపు, ఉద్యోగ అవకాశాలు, పర్యావరణ పునరుద్ధరణకు దోహదం చేస్తుందని బీద మస్తాన్ రావు యాదవ్ తెలిపారు.

ఈ నేపథ్యంలో మస్తాన్ రావు యాదవ్  ఓడరేవులు మరియు నౌకాశ్రయాల మంత్రిని క్రింది అంశాలను పరిశీలించాలని కోరారు. 1. జాతీయ జలమార్గం - 4లో భాగంగా చరిత్రకు మిగిలిన ఈ జీవన నదిని పునరుజ్జీవించాలి.

2. ఆంధ్రప్రదేశ్‌లో బకింగ్‌హామ్ కాలువ పునరుద్ధరణకు తక్షణ నిధుల మంజూరు
3. బకింగ్ హెూమ్ కాలువ ప్రత్యేక ప్రాధికార సంస్థ ఏర్పాటు
4. అమృత్ సరోవర్ మిషన్, కోస్టల్ షిప్పింగ్ బిల్ %-% 2025తో అనుసంధానం
5. స్థానిక రైతులు, మత్స్యకారులు, ఉప్పు కార్మికుల చురుకైన భాగస్వామ్యం

ఈ కాలువను చరిత్రలో ఓ పేజీగా కాకుండా, అభివృద్ధి మార్గంగా మలచుకోవాలి"అని డా. బీద మస్తాన్ రావు యాదవ్ పిలుపునిచ్చారు.

# చిన్నారికి సర్ప్రైజ్ ఇచ్చిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

కావలి,



సిఎండి న్యూస్ చైర్మన్ చిలకపాటి మధుబాబు కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమం కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి - నారాయణ కల్యాణ మండపంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని చిన్నారి కి సర్ప్రైజ్ బహుమతిని ఎమ్మెల్యే  చేతుల మీదుగా ఇవ్వటంతో చిన్నారికి ఆనందానికి హద్దులేకుండా పోయింది.